సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 26 ఏప్రిల్ 2024 | పేజీలు 16





- వైకాపా,తెదేపా మధ్యనే పోరు
- బరిలోకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు
- ఇక ఊపందుకోనున్న ప్రచారం



# ముగిసిన నామినేషన్ల ఘట్టం

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :**





సార్వత్రిక ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగిసింది. నేడు నామినేషన్ల పరిశీలన జరగబోతోంది. అనంతరం ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుంది. ఈ నెల 18వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. గత నెలలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన ఎన్నికల సంఘం ఈ నెల 18వ తేదీన ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. దీంతో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. తాజా ఎన్నికల్లో అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ, ప్రతిపక్ష తెదేపా మధ్య పోరు సాగబోతోందన్నది మిగతా 2లో



- శ్రమిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- రికార్డులు బద్దలు కొట్టాలన్న లక్ష్యంతో కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి



# డోన్‌లో హోరాహోరీ

ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గంలో వైకాపా, తెదేపాల మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఇక్కడి నుండి రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ (వైకాపా) హ్యాట్రిక్ లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆయనకు ప్రత్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి (తెదేపా) బరిలో ఉన్నారు. దీంతో ఈ నియోజకవర్గ ఎన్నికలపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఆసక్తి నెలకొంది. మంత్రి బుగ్గన హ్యాట్రిక్ రికార్డు కోసం శ్రమిస్తుండగా, ఆ రికార్డు బద్దలు కొట్టి డోన్ నియోజకవర్గంలో కోట్ల బలాన్ని ప్రదర్శించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నారు. ఇక్కడ విజయం ఈ ఇద్దరికే కాకుండా రెండు పార్టీల అధినేతలకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఆర్థిక మంత్రి బుగ్గనను అసెంబ్లీలో అడుగు పెట్టనీయకుండా చూడడమే లక్ష్యంగా తెదేపా అధిష్టానం పని చేస్తోంది. మంత్రివర్గంలో ముఖ్యమంత్రి తర్వాత కీలక మంత్రిగా ఉన్న బుగ్గన గెలుపు వైకాపాకు తప్పనిసరి.

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** బుగ్గన, కోట్ల మధ్య ఆసక్తికర వార్ జరుగుతోంది. నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి చేశానని బుగ్గన చెబుతోంటే ఇదేమీ పెద్ద అభివృద్ధి కాదని, పదేళ్లు ఏమీ చేయకుండా ఇప్పుడేదో చేశానని బుగ్గన చెబుతున్నారంటూ కోట్ల వర్గం దాన్ని తిప్పి కొడుతోంది. పదేళ్లు డోన్ ఎమ్మెల్యేగా ఉన్న బుగ్గన రాష్ట్ర ఆర్థిక మంత్రి అయిన తర్వాత రాష్ట్రానికి అప్పులు తీసుకువచ్చేందుకు ఢిల్లీకి వెళ్లిన దాంట్లో ఒక్క శాతం కూడా డోన్‌లో పర్యటించలేదని, మిగతా 2లో

## నాసిరకం విత్తనాలతో కేరాఫ్ ఎంపి పోచా

- రైతులు కూడా ఛీ అంటున్నారు..
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

3లో



మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

## మున్సిపల్ చైర్‌పర్సన్‌కు పదవి గండం?

- రేసులో మల్కిరెడ్డి లలిత
- శిల్పా-రాజగోపాల్‌రెడ్డి రాజీ మంత్రం ఎఫెక్ట్
- వైసీపీ అధిష్టానం ప్రతిపాదన?

2లో

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసాకు పదవి గండం ముప్పు పొంచి ఉన్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత చైర్ పర్సన్‌ను మార్చే అవకాశాలు



చైర్‌పర్సన్ మాబున్నిసా



చైతన్యరథం పై నామినేషన్ వెళ్తున్న టీజీ భరత్

## జన నీరాజనాలతో టీజీ భరత్ నామినేషన్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరం గురువారం పసుపుమయంగా మారింది. తెలుగుదేశం పార్టీ యువనేత, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి టీజీ భరత్ నామినేషన్ కార్యక్రమం అశేష జనవాహిని మధ్య విజయవంతంగా సాగింది. పసుపు దండు కదలిరాగా చైతన్య రథంపై ఎక్కి విజయ దుందుభి మోగిస్తూ టీజీ భరత్ నామినేషన్ వేయడానికి కదలడంతో ఒకింత పండుగ వాతావరణం నెలకొంది. గురువారం ఉదయం సంకల్‌భాగ్‌లోని తన నివాసంలో తల్లిదండ్రుల ఆశీస్సులు పొంది స్థానిక పెద్దమార్కెట్ వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న వేలాదిమంది టీడీపీ కార్యకర్తల కేరింతల, నినాదాల నడుమ టీజీ భరత్ చైతన్య రథంపైకి ఎక్కి ర్యాలీని ప్రారంభించారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, మిగతా 3లో

టీజీ భరత్ నామినేషన్‌కు కదలివచ్చిన పసుపు దండు



తండ్రి టీజీ వెంకటేష్, తనయుడు టీజీ విభుతో కలిసి నామినేషన్ వేయడానికి వస్తున్న టీజీ భరత్

- కదలివచ్చిన పసుపు దండు
- పసుపు దండు నడుమ చైతన్య రథంతో భారీ ర్యాలీ
- తల్లిదండ్రుల ఆశీస్సులు పొంది అశేష జనవాహినితో కలిసి కదిలి
- తనయుడి కోసం తండ్రి మండుటెండలో యాత్ర
- ప్రజల స్పందనే టీడీపీ గెలుపుకు నిదర్శనం
- కర్నూలు అసెంబ్లీలో విజయం తథ్యం
- ప్రజా సమస్యలు పరిష్కరిస్తా
- కర్నూలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ.భరత్



టీజీ భరత్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

సూర్య
శుక్రవారం | 26 ఏప్రిల్ 2024

# డోన్‌లో హోరాహోరీ

(మొదటి పేజీ తరువాయి)

డోన్ ప్రజల కష్టనష్టాలు పట్టించుకోలేదని, ఈ ఎన్నికల్లో దాని ఫలితాన్ని బుగ్గన చవి చూడబోతున్నారని కోట్ల వర్గం చెబుతోంది. అంతే కాకుండా బుగ్గన చర్యలతో విసిగిపోయిన నేతలంతా తమ వైపు క్యూ కట్టారని, ప్రజలు కూడా ఆయనకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేస్తోంది కోట్ల వర్గం. కర్నూలుకు అత్యంత సమీపంలో ఉన్న డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలో విలీనం చేయకుండా నంద్యాల జిల్లాలో విలీనం చేయడం ద్వారా ప్రజలకు లేనిపోని కష్టాలను బుగ్గన తె చ్చి పెట్టారన్నది కోట్ల వర్గం ప్రచారం చేస్తోంది. నామినేషన్ వేసిన సమయంలో ప్రజలనుద్దేశించి మాట్లాడిన కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి తనకు ఒక్క అవకాశం ఇస్తే డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలో విలీనం చేసేందుకు ప్రయత్నం చేస్తానంటూ ఇచ్చిన హామీ ప్రజలను ఆకట్టుకుంటుందన్న నమ్మకంతో కోట్ల వర్గం ఉంది. అలాగే మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, హైదరాబాద్–బెంగళూరు మధ్య ఉన్న డోన్ నియోజకవర్గాన్ని ఐటి హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తామన్న హామీ కూడా ప్రజలను తమకు ఓట్లేసేలా చూస్తుందన్న విశ్వాసంతో కోట్ల వర్గం ఉంది. బుగ్గన మాత్రం డోన్ నియోజకవర్గాన్ని ఈ ఐదేళ్లలో వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని, అదే తనను గెలిపిస్తుందన్న విశ్వాసంతో ఉన్నట్లు తెలుస్తోంది. కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి తెదేపా అధిష్టానం డోన్ నుండి పోటీ చేయాలని సూచించిన వెంటనే రంగంలోకి దిగిన ఆయన, ఆయన కుటుంబం విజయం కోసం పట్టుదలగాపనిచేస్తోంది. సూర్యప్రకాశ్‌రెడ్డికుమారుడు, కూతుర్లు, తమ్ముళ్లు అందరూ ఆయన విజయం కోసం శ్రమిస్తున్నారు. కుటుంబ సపరివార సమేతంగా కోట్ల కుటుంబం డోన్‌లోనే మకాం వేసింది. డోన్ నియోజకవర్గం నుండి చాలా కాలం దూరంగా ఉన్నారని, వారికి ఇక్కడ ఇళ్లు కూడా లేదని బుగ్గన చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేందుకు డోన్ నగరంలో ఇళ్లు కొన్న కోట్ల సూర్య ఇప్పుడు అక్కడే మకాం వేశారు. మరోవైపు బుగ్గన కుమారుడు తండ్రి విజయం కోసం ప్రచార కార్యక్రమాన్ని భుజానికెత్తుకుని పని చేస్తున్నారు. గ్రామగ్రామాన ఆయన తిరుగుతున్నారు. వారం రోజులుగా బుగ్గన నియోజక వర్గంలో పర్యటిస్తున్నారు. నామినేషన్ వేసినతర్వాత నియోజకవర్గానికి అప్పుడప్పుడు వచ్చి వెళుతూ తను చేసిన అభివృద్ధి తనకు విజయం అందిస్తుందని చూపించాలని బుగ్గన నిర్ణయించుకున్నా గట్టి పోటీ నెలకొన్న పరిస్థితుల్లో అలాంటి ప్రయత్నం చేయడం సరైంది కాదని, నియోజకవర్గంలోనే ఉండాలని ఆయన నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. ఇదే నిజమైతే కోట్ల, బుగ్గన మధ్య వార్ హోరాహోరీ అనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు.

డోన్ నియోజకవర్గానికి 1952లో తొలిసారి ఎన్నికలు జరిగాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు 17 సార్లు ఎన్నికలు జరిగితే 1978 నుండి 9 సార్లు జరిగిన ఎన్నికల్లో కెఇ, కోట్ల కుటుంబాలు ఆధిపత్యం ప్రదర్శిస్తూ వచ్చాయి. 1978లో తొలిసారి డోన్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా తొలిసారి విజయం సాధించిన కెఇ కృష్ణమూర్తి ఆ తర్వాత 1983, 1985, 1989లో జరిగిన ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి రికార్డులు సృష్టించారు. 1994లో కోట్ల విజయభాస్కరరెడ్డి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఇక్కడి నుండి విజయం సాధించారు. ఆ తర్వాత 1996లో జరిగిన ఉపఎన్నికల్లో రంగంలోకి వచ్చిన కెఇ ప్రభాకర్ తెదేపా అభ్యర్థిగా విజయం సాధించారు. 2004లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కోట్ల సుజాతమ్మ కెఇ ప్రభాకర్ (కాంగ్రెస్‌పార్టీ)ని ఓడించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కెఇ కృష్ణమూర్తి తెదేపా అభ్యర్థిగా బరిలోకి దిగి కోట్ల సుజాతమ్మ (కాంగ్రెస్‌పార్టీ)ని ఓడించారు. ఆ తర్వాత 2014లో తెదేపా అభ్యర్థిగా బరిలోకి కెఇ కృష్ణమూర్తి సోదరుడు కెఇ ప్రతాప్ వైకాపా అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ చేతిలో ఓడిపోయారు. 2019లోనూ బుగ్గన మళ్లీ గెలిచారు. ఇప్పుడు ఆయన హ్యాట్రిక్ విజయం కోసం తహతహలాడుతున్నారు. గత చరిత్ర కోట్ల, కెఇ కుటుంబాలకు డోన్ నియోజకవర్గం బలమైన కోట అని నిరూపిస్తోంది. అయితే,రెండు కుటుంబాలు కూడా గత దశాబ్ద కాలంగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలతో నియోజకవర్గానికి దూరమయ్యాయి. ఫలితంగా ఈ కోటపై బుగ్గన ఆధిపత్యం ప్రారంభమైంది. ఇప్పుడు తమ కోటపై ఎగురుతున్న ప్రత్యర్థి జండాను తొలగించి తమదైన రికార్డు నమోదు చేయాలని కోట్ల, కెఇ కుటుంబాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. శ్రమిస్తున్నాయి కూడా.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు పార్లమెంట్ స్థానంపై కూడా కోట్ల కుటుంబ ఆధిపత్యం దశాబ్దాలుగా కొనసాగుతోంది. 1977లో కోట్ల విజయభాస్కరరెడ్డి (కాంగ్రెస్) తొలిసారి కర్నూలు పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసి విజయం సాధించారు. 1980, 1989, 1991, 1996లో జరిగిన ఎన్నికల్లోనూ విజయభాస్కరరెడ్డి విజయం సాధిస్తూ వచ్చారు. 1994లో ఈ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో రాజకీయ అరంగేట్రం చేసిన కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి (కాంగ్రెస్) ఎస్వీ సుబ్బారెడ్డి (తెదేపా)ను ఓడించారు. 1996, 1998లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ బరిలోకి దిగన కోట్ల విజయభాస్కరరెడ్డి ఒకసారి ఎస్వీ సుబ్బారెడ్డిని, మరోమారు కెఇ కృష్ణమూర్తిని ఓడించారు. 1999లో ప్రత్యర్థులుగా బరిలోకి దిగిన కెఇ కృష్ణమూర్తి(తెదేపా)కోట్లవిజయభాస్కరరెడ్డి (కాంగ్రెస్‌పార్టీ)ని ఓడించారు. 2004లో కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి (కాంగ్రెస్) తెదేపా అభ్యర్థి కెఇ కృష్ణమూర్తిని ఓడించారు. 2009లోనూ సూర్యప్రకాశ్‌రెడ్డి మరోమారు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో కోట్ల ఓడిపోయారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తొలిసారి ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసిన కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి (కాంగ్రెస్) తెదేపా అభ్యర్థి మీనాక్షి నాయుడు చేతిలో ఓడిపోయారు. 1994లో ఎన్నికల బరిలోకి తొలిసారి దిగిన కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఎక్కువ సార్లు పార్లమెంట్ స్థానానికి పోటీ చేశారు. 1999 తర్వాత ఆయన మళ్లీ 2024 ఎన్నికల్లో అసెంబ్లీ స్థానానికి బరిలోకి దిగారు.

డోన్ కోటపై పదేళ్లుగా పాగా వేసిన బుగ్గన రాజేంద్రనాథ్ ఈ ఎన్నికల్లో గెలుపు ఎంత అత్యావశ్యకమో పార్లమెంట్ స్థానాన్ని వదిలేసి అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి కూడా గెలుపు అంతే అత్యాశ్యకమనడంలో ఎలాంటి సందేహం లేదు. తెదేపా ప్రభుత్వ హయాంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాకుండా అడ్డుకోవడంలో బుగ్గనది కీలకపాత్రగా చెబుతోన్న తెదేపా ఆయనను ఎలాగైనా ఇంటికి పంపించాలని చేస్తున్న ప్రయత్నాలు ఎంత వరకు ఫలిస్తాయో చూడాలి. కోట్ల కుటుంబం మాత్రం కంటి మీద కునుకు లేకుండా పని చేస్తోంది. తమ సర్వేలన్నింటిలో కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి విజయం ఖాయమన్న ఫలితాలు వస్తున్నాయని, మే 13న జరగబోయే ఎన్నికల్లోనూ అదే ప్రతిబింబిస్తుందని తెదేపా విశ్వాసంతో ఉంది.

# ముగిసిన నామినేషన్ల ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టమైంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలు, 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఇదే చిత్రం కనిపిస్తోంది. కాంగ్రెస్‌పార్టీ కూడా తన అభ్యర్థులను బరిలోకి దించినా పోటీ మాత్రం వైకాపా, తెదేపా మధ్యనే ఉండబోతోందన్నది సుస్పష్టం. 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లాను స్వీప్ చేసింది. రెండు పార్లమెంట్ స్థానాలతో పాటు 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ విజయం సాధించిన వైకాపా రికార్డులు సృష్టించింది. 2024 ఎన్నికల్లో సరికొత్త ఫలితాలను సాధించాలని, పూర్వవైభవాన్ని సాధించాలని తెదేపా తహతహలాడుతోండగా, 2019 ఎన్నికల ఫలితాలతో మరోమారు కొత్త రికార్డులు రాయాలని వైకాపా పావులు కదుపుతోంది. ఈ ఎన్నికల్లో తెదేపా, భాజపా, జనసేన కలిసి పోటీ చేస్తోండగా, వైకాపా ఒంటరిగా బరిలోకి దిగుతోంది.

కర్నూలు పార్లమెంట్ స్థానానికి రెండు పార్టీలు బడుగు వర్గాలకు చెందిన నేతలను బరిలోకి దించాయి. సుదీర్ఘకాలంగా ఈ స్థానం నుండి పోటీ చేస్తున్న కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని డోన్‌కు పంపించిన తెదేపా ఇక్కడి నుండి కురువ సామాజిక వర్గానికి చెందిన యువకుడు బస్తిపాటి నాగరాజును బరిలోకి దింపింది. రాజకీయాలకు పూర్తిగా కొత్త అయినా నాగరాజు సామాజిక కులం ఆయనను గట్టెక్కిస్తుందని, అసెంబ్లీ అభ్యర్థులకు కూడా అది కలసి వస్తుందన్న నమ్మకంతో తెదేపా ఉంది. ఇక, రాజకీయాల్లో సీనియర్ అయిన బివై రామయ్యను బరిలోకి దింపింది వైసీపీ. తొలుత మంత్రి గుమ్మనూరును ఈ స్థానం నుండి పోటీ చేయించాలని నిర్ణయించినా ఆయన ఒప్పుకోకపోవడమే కాకుండా పార్టీ వీడి వెళ్లడంతో ఆయన స్థానంలో బోయ సామాజిక వర్గానికే చెందిన బివై రామయ్యను తెరపైకి తెచ్చింది అధికారపక్షం. బడుగు వర్గాలకు చెందిన ఇద్దరి మధ్య హోరాహోరీ పోరు సాగబోతోంది.

ఇక, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి వచ్చే సరికి రెండు పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి టికెట్లు ఇచ్చాయి. వైకాపా పాతకాపు పోచా బ్రహ్మానందరెడ్డిని బరిలోకి దింపితే ఇటీవలే భాజపాలో నుండి తెదేపాలో చేరిన బైరెడ్డి శబరికి అవకాశం ఇచ్చింది పసుపుదళం. ఇద్దరి మధ్య పోటీ రసవత్తరంగానే ఉంది. బైరెడ్డి శబరి తండ్రి, సీనియర్ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కూతురు విజయం కోసం శ్రమిస్తున్నారు. తెదేపాలోని ప్రత్యర్థులందరినీ ఒక వేదిక మీదకు తీసుకువచ్చి తనదైన శైలిలో బైరెడ్డి పని చేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ ప్రత్యర్థులైన ఇరిగెల, భూమా అఖిలప్రియలను కలిపి పని చేయించడంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి కీలక పాత్ర పోషించారు. నంద్యాల పార్లమెంట్ అంతా ఆయన కలియతిరుగుతున్నారు.

ఇక, కర్నూలు అసెంబ్లీ బరిలో తెదేపా అభ్యర్థిగా ప్రముఖ పారిశ్రామికవేత్త టి.జి.భరత్ మళ్లీ పోటీ చేస్తుండగా, ఐఏఎస్ బాధ్యతలకు రాజీనామా చేసి వైకాపా టికెట్‌పై బరిలోకి దిగుతున్నారు ఇంతియాజ్ భాష,. ఆయనకు ఇవే తొలి ఎన్నికలు. కోడుమూరులో తెదేపా కొత్త అభ్యర్థికి అవకాశం ఇచ్చింది. తెదేపా అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరి రంగంలో ఉన్నా ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డికి ఈ ఎన్నికలు బలపరీక్షగా మారాయి. వైకాపా కూడా ఇక్కడి నుండి కొత్త అభ్యర్థిని బరిలోకి దించింది. డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను రంగంలోకి తెచ్చింది. ఆయన విజయం కోసం కోట్ల హర్షవర్ధన్‌రెడ్డితోపాటు ఇటీవలే పార్టీలో చేరిన కోట్ల హరిచక్రపాణిరెడ్డి కూడా ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఆయన ఎవరి ఓట్లు చీలుస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మాజీ ఎంపి బుట్టా రేణుకను వైసీపీ బరిలోకి దించింది. సీనియర్ ఎమ్మెల్యే అయిన ఎర్రకోట కేశవరెడ్డిని కాదని బుట్టాకు అవకాశం ఇచ్చారు. తెదేపా అభ్యర్థిగా 2019లో బరిలోకి దిగిన డాక్టర్ జయనాగేశ్వరరెడ్డి మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఆదోని నియోజకవర్గాన్ని పొత్తుల్లో భాగంగా భాజపాకు కేటాయించారు. ఇక్కడి నుండి 2019లో కర్నూలు పార్లమెంట్ స్థానానికి భాజపా అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ పార్థసారధిని బరిలోకి దింపింది భాజపా. వైకాపా మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే సాయిప్రసాదరెడ్డికి మరోమారు అవకాశం ఇచ్చింది. ఆలూరులో వైకాపా జడ్పీటీసీ విరూపాక్షిని బరిలోకి దింపితే తెదేపా 2014 ఎన్నికల్లో పోటీ చేసిన వీరభ ద్రగౌడ్‌కు అవకాశం ఇచ్చింది. మంత్రాలయం నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి వైకాపా టికెట్ ఇస్తే తెదేపా మాత్రం బోయ సామాజిక వర్గానికి చెందిన రాఘవేంద్రరెడ్డికి టికెట్ ఇచ్చింది. ఆయనకు ఇవే తొలి ఎన్నికలు.

నంద్యాలలో వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డిని బరిలోకి దింపుతోంటే తెదేపా మైనారిటీ వర్గాలకు చెందిన సీనియర్ నేత ఎన్ఎండి ఫరూక్‌ను బరిలోకి దింపింది. నందికొట్కూరులో వైకాపా, తెదేపా కొత్త అభ్యర్థులకు అవకాశం ఇచ్చాయి. వైకాపా నుండి డాక్టర్ ధారా సుధీర్, తెదేపా నుండి జయసూర్య బరిలోకి దిగారు. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్ వైకాపా టికెట్ నిరాకరించడంతో కాంగ్రెస్‌పార్టీలో చేరి పోటీ చేస్తున్నారు. శ్రీశైలం నియోజకవర్గం నుండి ఇద్దరూ పాతకాపులే బరిలోకి దిగారు. తెదేపా నుండి బుడ్డా రాజశేఖరరెడ్డి, వైకాపా నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బనగానపల్లె నుండి వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, 2019 లో పోటీ చేసిన బిసి జనార్ధనరెడ్డి (తెదేపా) తరపున పోటీ చేస్తున్నారు. ఆళ్లగడ్డలో రెండు పార్టీలు పాత అభ్యర్థులనే బరిలోకి దింపాయి. తెదేపా అభ్యర్థిగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, వైకాపా నుండి గంగుల బిజేంద్రనాథరెడ్డి (సిట్టింగ్ ఎమ్మెల్యే) బరిలో ఉన్నారు. డోన్ నియోజకవ ర్గంలో ఇద్దరు ఉద్దండుల మధ్య పోటీ జరుగుతోంది. వైకాపా నుండి రాష్ట్రఆర్థిక మంత్రి బుగ్గన బరిలో ఉండగా, తెదేపా పక్షాన కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి బరిలో ఉన్నారు. నామినేషన్ల ఘట్టం ముగియడంతో ఇక ప్రచారం ఊపందుకోనుంది. వాతావరణంతో పాటు రాజకీయ వాతావరణం కూడా వేడెక్కబోతోంది.

# మున్సిపల్ చైర్ పర్సన్‌కు పదవీ గండం ?

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తున్నాయి. మున్సిపల్ చైర్ పర్సన్ రేసులోకి వైఎస్సార్‌సీపీ కేంద్ర పాలక మండలి సభ్యులు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి మల్కిరెడ్డి లలిత పేరు వినిపిస్తుంది. ఎన్నికల క్రమంలో శిల్పా మరియు రాజగోపాల్‌రెడ్డికి మధ్య జరిగిన రాజీ మంత్రం ప్రభావం చైర్ పర్సన్ మార్పుపై ప్రభావాన్ని చూపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజీ చర్చల సమయంలో వైసీపీ రాష్ట్ర అధిష్టానం ప్రతిపాదించినట్లుగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. చైర్ పర్సన్ మాబున్నిసాకు నంద్యాల వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకుడికి మధ్య గత కొద్దికాలంగా విభేదాల కుంపటి రాజుకున్న విషయం పాఠకులకు విధితమే. ద్వితీయ శ్రేణి నేత చైర్ పర్సన్ మార్పుపై పట్టుబట్టారన్న ప్రచారం జరిగింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆ అంశం నంద్యాల అధిష్టానం ప్రక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సార్వత్రిక ఎన్నికలు రావడం వైసీపీ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎన్నికలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి శిల్పా, రాజగోపాల్‌రెడ్డిల మధ్య సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధితమే. రాజగోపాల్‌రెడ్డి ఇంటికి మొదటగా శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వెళ్ళారు. ఆ తర్వాత రాజగోపాల్‌రెడ్డి వియ్యంకుడైన రామసుబ్బారెడ్డితో కలసి మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి వెళ్ళారు. సుమారు 3 గంటల పాటు చర్చలు జరిగాయి. చర్చల సమయంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో శిల్పా వ్యవహరించిన తీరుపై రాజగోపాల్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇరువర్గాల మధ్య మున్సిపల్ ఎన్నికల నాటి నుంచి విభేదాలు కొనసాగుతూ వస్తున్నాయి. ఇరువర్గాలు కలసి ఒక వేదికను పంచుకున్న దాఖలాలు లేవు. మున్సిపల్ ఎన్నికల సమయంలో రాజగోపాల్‌రెడ్డి మహిళా కోటాలో ఆయన సతీమణి మల్కిరెడ్డి లలితకు చైర్ పర్సన్ సీటును ఆశించారు. అందులో భాగంగానే ఆమె 32వ వార్డు నుంచి పోటీకి దిగారు. టీడీపీ పోటీలో లేకపోవడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల సమయంలోనే శిల్పా, మల్కిరెడ్డికి మధ్య విభేదాలు పొడ చూపాయి. లలితను ఎన్నికల బరిలోకి దించడంతో శిల్పా మోహన్‌రెడ్డి కోడలు శిల్పా నాగినిరెడ్డిని 36వ వార్డు నుంచి నామినేషన్ల చివరి రోజు దాఖలు చేయించారు. ఆమె కూడా పోటీ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైసీపీ అధిష్టానం చైర్ పర్సన్ సీటు కోసం ఇద్దరు పోటీ పడటంతో మధ్యమార్గంగా మైనార్టీ మహిళకు ఆ సీటును కేటాయించింది. అందులో భాగంగానే మాబున్ని సాకు అవకాశం దక్కింది. ఇప్పుడు రాజగోపాల్‌రెడ్డితో చర్చల సమయంలో గతంలో చైర్‌పర్సన్ సీటును ఆశించిన విషయం తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. వాస్తవానికి చైర్ పర్సన్‌ను అవిశ్వాస తీర్మాణం పెట్టి దించాలంటే నాలుగు సంవత్సరాల పదవి కాలం పూర్తై ఉండాలి. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆయన అధికారంలో ఉన్నప్పుడు జీవోను తీసుకొని వచ్చారు. ఇప్పుడు మూడు సంవత్సరాల ఒక నెల పదవి కాలం పూర్తయింది. చైర్ పర్సన్ చేత రాజీనామ చేయించడం ఒక్కటే మార్గమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. చైర్ పర్సన్ రాజీనామ చేస్తే వైస్ చైర్మెన్‌కు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం నంద్యాల మున్సిపాలిటిలో వైస్ చైర్మెన్లుగా గంగిశెట్టి శ్రీధర్, పాంషావలిలు ఉన్నారు. రాజీ ప్రభావం ఈ ఇద్దరిలో ఒకరిపై పడే అవకాశాలు లేకపోలేదు. వైసీపీ అధిష్టానం ముందు చైర్మెన్ మార్పు అంశాన్ని కో ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి ఉంచినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. మరి మార్పును ఏ కోణంలో తీసుకొని వస్తారో అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా కనిపిస్తుంది.


మల్కిరెడ్డి లలిత


వైస్ చైర్మెన్ పాంషావలి


వైస్ చైర్మెన్ గంగిశెట్టి శ్రీధర్

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పై ప్రత్యేక నిఘా ఉంచాలి


పోలీస్ అధికారులతో సమావేశమైన ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలన అధికారి హిమాన్ను శంకర్ త్రివేది, కర్నూలు రేంజ్ డిఐజి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేలా వసతులు కల్పించాలని ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలన అధికారి హిమాన్ను శంకర్ త్రివేది ఐపీఎస్, కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు ఐపీఎస్ లు అన్నారు. గురువారం ఆళ్లగడ్డ ఎస్డిపిఓ కార్యాలయంలో బనగానపల్లె ఆళ్లగడ్డ నియోజకవర్గం చెందిన పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నిబంధనల ఉల్లంఘన పై నమోదు చేయబడిన కేసుల వివరాలు, సమస్యాత్మక గ్రామాలు, ఆ గ్రామాలలో శాంతి భద్రతలకు సంబంధించి తీసుకున్న చర్యల గురించి, ట్రబుల్ మాంగర్స్ వివరాలు, ఇప్పటివరకు చేసిన బైండోవర్ కేసుల వివరాలు గురించి వారు సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగింది. సమీక్ష అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు వైపిపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు స్ట్రాంగ్ రూములను వారు పరిశీలించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఎస్పీరఘువీరారెడ్డి, ఆళ్లగడ్డ ఎస్డిపిఓ షేక్ షర్ఫుద్దీన్, సిఐలు రమేష్ బాబు,హనుమంతు నాయక్ తదితర సీఐ లు పాల్గొన్నారు.

# జన నీరాజనాలతో టీజీ భరత్ నామినేషన్

(మొదటి పేజి తరువాయి)


చైతన్య రథంపై విజయ శంఖం పూరిస్తున్న టీజీ భరత్

టీడీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ ఇన్‌చార్జి అర్షద్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సూర్యకుమార్, జనసేన నాయకులు పవన్, లోక్‌సత్తా పార్టీ నాయకులు బ్రహ్మేశ్వరరెడ్డి టీజీ భరత్ వెంట ఉన్నారు. భారీ జనసందోహం నడుమ సాగిన ర్యాలీకి అడుగడుగునాప్రజలు నీరాజనాలు పలికారు. దారి పొడవునా టీజీ భరత్ ప్రతి ఒక్కరికి నమస్కరిస్తూ ముందుకు సాగారు. అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రధాన కూడళ్ల వద్ద గజమాలలు, టెంకాయలు కొట్టి హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. మండు టెండలను సైతం లెక్క చేయకుండా మహిళలు, వృద్ధులు, యువకులు ర్యాలీలో పాల్గొని మద్ధతు తెలిపారు. టీజీ భరత్ తండ్రి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆ వయసులో సైతం తనయుడి కోసం కదలి రాగా టీజీ భరత్ కుమారుడు టీజీ విభు సైతం తండ్రి కోసం ర్యాలీలో ఆద్యంతం ర్యాలీలో నడక సాగించారు. ర్యాలీలో వారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ర్యాలీ అంబ్కేదర్ సర్కిల్ చేరుకున్నప్పుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కొండారెడ్డిబురుజు, జిల్లా కోర్టు, కొత్తపేట నాలుగురోడ్లు, శ్రీలక్ష్మి స్కూల్ మీదుగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపం వరకు ర్యాలీ సాగింది. జై టీజీ భరత్.. జై టీడీపీ అంటూ నినాదాలు మండు టెండలతో సైతం ర్యాలీలో ఉత్సాహంగా.. ఉల్లాసంగా కదం తొక్కారు.

**నామినేషన్ అందించారు ఇలా:** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టీజీ భరత్ రెండు సెట్ల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి భార్గవతేజకు అందజేశారు. ఒక సెట్ నామినేషన్‌ను మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ సంఘం నాయకులు కల్కూర చంద్రశేఖర్, తన వ్యక్తిగత న్యాయవాదితో కలిసి నామినేషన్ వేశారు. మరో నామినేషన్‌ను లోక్‌సత్తా పార్టీ నాయకులు బ్రహ్మేశ్వరరెడ్డి, బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, జనసేన నాయకులు అర్షద్, ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డిపోగు భాస్కర్‌మాదిగలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.

**జన సునామీని చూస్తుంటే భారీ విజయం కనిపిస్తోంది:** తన నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలివచ్చిన జన సునామీని చూస్తుంటే తన భారీ విజయం తథ్యమని స్పష్టంగా అర్థమవుతుందని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించేందుకు ప్రజలు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఐదేళ్లపాటు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, మంచి చేసే నాయకుడిని, ప్రభుత్వాన్ని గెలిపించు


రెండు సెట్ల నామినేషన్లు వేస్తున్న టీజీ భరత్

కోవాలన్న తపన ప్రజల్లో ఉందని పేర్కొన్నారు. కర్నూలులో పదేళ్లుగా తాము అధికారంలో లేకపోయినా ప్రజా సేవలో ఉన్నామని తెలిపారు. ఏ వీధికి వెళ్లినా ప్రజలకు సమస్యలే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలతోపాటు ఆరు గ్యారంటీలను అమలు చేసి కర్నూలు ప్రజల కష్టాలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఒక్క అవకాశమంటూ 2019 లో గెలిచిన వైసీపీ అన్ని వర్గాలను మోసం చేయడంతోపాటు ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. అన్ని గమనించిన ప్రజలు ఈసారి తమ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముస్లింలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బీజేపీతో టీడీపీ కలిసి ఉన్న ఐదేళ్ల కాలంలో రంజాన్‌తోఫా, దుల్హన్ వంటి పథకాలను అందరికీ అందించినట్లు గుర్తు చేశారు. వైసీపీ తన ఐదేళ్ల పాలనలో ముస్లింల కోసం ఏ సంక్షేమ పథకాలు ఎందుకు కొనసాగించలేదని ఆయన ప్రశ్నించారు. కులం పేరుతో ఓట్లు అడిగే వైసీపీని పక్కన పెట్టి ఎలా అభివృద్ధి చేస్తామో చెబుతూ ఓట్లు అడుగుతున్న మమ్మల్ని ప్రజలు నమ్ముతున్నారని ఆయన తెలిపారు. తాను గెలిచిన తర్వాత ఐదేళ్లలో కర్నూలు ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జిలు, టీజీ అభిమానులు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాసిరకం విత్తనాలకు కేరాఫ్ ఎంపీ పోచా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నాసిరకం విత్తనాల ముఠా లీడర్‌గా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అని రైతులే ఛీ అంటున్నారని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని డాక్టర్ బైరెడ్డి శబరి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాసిరకం విత్తనాలు రైతులకు అంటగ డితే తీవ్రంగా నష్టపోయిన బాధితులకు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తానే పోచాతో మాట్లాడి రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చేశానన్నారు. సొంత మండలం ఉయ్యాలవాడ నీకు పరిశ్రమలు ఉన్న నంద్యాల మండలం చాబోలు, దొర్నిపాడు మండలం చాకరాజువేముల తదితర గ్రామాల నీ బాధిత రైతులతో ఈరోజు విలేకరుల సమావేశం పెట్టానని కనీసం ఆ రైతుల గోడు వినాలని పోచాకు సలహానిచ్చారు. ఇలాంటి ఎంపీ మాకు ఒద్దు పోచాకు ఓట్లు వేయవద్దని నీ బాధిత రైతులే తోటి గ్రామాల్లో ప్రచారం చేస్తున్నా ఇంకా నీలో మార్పు రాలేదన్నారు. నీకు వ్యవసాయ శాస్త్రవేత్తగా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన పాలకమండలి పదవి ఇచ్చి గౌరవం కల్పించిన నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థానాన్ని సర్వనాశనం చేసేందుకు నీకు మనస్సు ఎలా వచ్చిందని పోచా బ్రహ్మానందరెడ్డిని ప్రశ్నించారు. 110 ఏళ్ళ సుదీర్ఘ కాలం నంద్యాలకే కాకుండా దేశ, విదేశాలలో నాణ్యమైన విత్తనాలు అందిస్తూ ఇటు రైతులకు, అటు దేశానికి సేవ చేస్తున్న నంద్యాల ఆర్ఎఆర్ఎస్‌పై కక్షగట్టి శాస్త్రవేత్తల పరిశోధన ఫలితాలు రైతులకు దక్కకుండా చేసిన ఘనత ఎంపీ పోచాకే దక్కుతుందని బైరెడ్డి అన్నారు. ఎంపీ పదవి నీ సొంత ఆస్తులు పెంచుకొనేందుకు ఉపయోగపడింది గాని నంద్యాల పార్లమెంట్‌లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి పాటు పడలేదని ఆరోపించారు. రైతులను మోసం చేసినోడు ఎప్పటికి బాగుపడలేదని దేశానికి అన్నం పెట్టి రైతు కడుపు కొట్టవద్దని బైరెడ్డి హితవు పలికారు. రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా జీఓ 365 తెచ్చిన జగన్‌ను ఎందుకు నిలదీయలేదని పార్లమెంట్‌లో నంద్యాల అభివృద్ధి కోసం ప్రశ్నించావా అని నిలదీశారు. నీ ఆసుపత్రికి అడ్డు ఉన్నాయని బొగ్గులైన్ నిరుపేదల గుడిసెలు తీయించావన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నువ్వు మెడికల్ కళాశాల కొట్టేయాలని చూస్తే వైసీపీ రైతులే ఆర్ఎఆర్ఎస్ భూములు కాపాడాలని హైకోర్టును ఆశ్రయిస్తే మీ అధికార బలంతో ఆర్ఎఆర్ఎస్ భూములు లాక్కున్నారు. అయితే హైకోర్టుకు రైతులు వెళ్లడంతో ప్రైవేట్ లేకుండా ప్రభుత్వ మెడికల్ కళాశాల కేంద్రం మంజూరు చేసిందని బైరెడ్డి గుర్తు చేశారు. త్వరలో ప్రజలే తగిన గుణపాటం చెబుతారని బైరెడ్డి అన్నారు.

## మంత్రి బుగ్గన చలువే గోరుకల్లు నుండి స్వచ్ఛమైన త్రాగునీరు


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైకాపా నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** డోన్ నియోజకవర్గ ప్రజలకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగానే త్వరలో దాదాపు రూ.350కోట్ల నిధులతో గోరుకల్లు రిజర్వాయర్ నుండి స్వచ్ఛమైన త్రాగునీటిని ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ద్వారా అందజేయడం జరుగుతుందని పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు రాజా మురళీకృష్ణ, ప్యాపిలి గ్రామపంచాయితీ ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బోరెడ్డి రాములు అన్నారు. గురువారం పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలోని 33, 34, 35 బూత్ నందు మంత్రి బుగ్గన చేపట్టిన అభివృద్ధి పథకాల గురించి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు తెలియజేయడం జరిగింది. అదేవిదంగా ప్యాపిలి పట్టణంలోని హుస్సేనాపురం వీధి నందు కూడా జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పోతిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి, భూశెట్టి చిన్నసుంకయ్య, బోరా సంజీవరెడ్డి, వి.శ్రీనివాస్‌రెడ్డి, జింకల ప్రతాప్‌నాయుడు, బండ సోమశేఖర్, జింకల అంజి, పెద్దయ్య, మస్తాన్‌వలి, రంగనాయకులు, రామాంజి, చిలకలచెరువు రాముడు, పరిగి ఎన్.రామచంద్రుడు, వెంకటేష్, రాముడు, వెంకటేష్, విశ్వనాథ్, జయన్న, కాయల గోవిందు, మద్దిలేటి, పులికొండ పాండు, వడ్డె రామకృష్ణ, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14 మంది వాలంటీర్లు రాజీనామా

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని పోతుదొడ్డి, మాన్‌దొడ్డి గ్రామాలకు చెందిన 14 మంది వాలంటీర్లు గురువారం తమ రాజీనామ పత్రాలను ఎంపిడిఓ సాయిమనోహర్‌కు అందజేశారు. అనంతరం వాలంటీర్ల రాజీనామ పత్రాలను ఎంపిడిఓ ఆమోదించారు. పోతుదొడ్డి గ్రామం నుండి 10, మాన్‌దొడ్డి గ్రామం నుండి నలుగురు వాలంటీర్లు రాజీనామాలు చేశారు.

# పాలు ఇచ్చే ఆవు టీడీపీని కాదని.. తన్నే దున్నపోతుని తెచ్చుకోవద్దు

- టీడీపీ అధికారంలోకి వస్తేనే చేనేతలకు పూర్వ వైభవం
- కూటమి అభ్యర్థి డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి
- ప్రజలను డబ్బుల సంచులతో కొనాలని హైదరాబాద్ నుంచి వస్తున్నారు..
- ఎమ్మిగనూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యాఖ్య

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** జగన్మోహన్ రెడ్డి ఒక్క అవకాశం అని చెబితే..పాలు ఇచ్చే ఆవులాంటి టీడీపీని కాదని, తన్నేదున్నపోతులాంటి వైసీపీ పార్టీని తెచ్చుకున్నట్లయ్యింది రాష్ట్ర ప్రజల పరిస్థితి అని ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక సోమప్ప నగర్ లో గురువారం చేనేత ఆత్మీయ సమ్మేళన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొంగతి లక్ష్మీనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ లు హాజరయ్యారు. అధిక సంఖ్యలో హాజరైన చేనేతలను ఉద్దేశించి బీవీ



చేనేత ఆత్మీయ సభలో మాట్లాడుతున్న బీవీ జయనాగేశ్వరరెడ్డి

మాట్లాడారు. టిడిపి అధికారంలోకి వస్తేనే చేనేత రంగానికి పూర్వ వైభవం వస్తుందని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని పద్మశ్రీ మాచాని సోమప్ప తర్వాత నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి అభివృద్ధి చేశారని ఆయన గుర్తు చేశారు. టిడిపి హయాంలో అందించిన పెన్షన్లను కూడా ఈ ప్రభుత్వం షరతులు పేరిట తొలగించడం దారుణం అన్నారు. ఎమ్మిగనూరులో చేనేత కార్మికులు ఎక్కువ శాతం ఉంటే కేవలం 1300 మందికి మాత్రమే నేతన్న నేస్తం అందించడం అన్యాయమన్నారు. వార్డుల్లో ప్రజలు చెబుతున్న సమస్యలను వింటే తనకు చాలా బాధ వేస్తుందన్నారు. ప్రాంతాల మధ్య సీఎం జగన్ మోహన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని చెప్పి ఎగనామంపెట్టారని విమర్శించారు. ఇప్పుడు కులాల మధ్య చిచ్చుపెట్టి బీసీ నినాదాలు తీసుకొచ్చారని చెప్పారు. సీఎం జగన్ సొంత చెల్లి కొంగుచాచి మా జగన్ అన్నకు మాత్రం ఓటు వేయొద్దని చెబుతున్నారు. ఎవరైనా తన తల్లి కోసమో లేదా అన్న కోసమో వారి క్షేమం కోరుకుంటారు. కానీ జగన్ చెల్లెలు మాత్రం తన అన్నకు ఓటు వేయొద్దని చెబుతున్నారంటే రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుందని స్పష్టం చేశారు. దీనిబట్టి ఎమ్మిగనూరులో ఎవరికి ఓటు వేయాలో ఆలోచించుకోవాలని ప్రజలకు బీవీ విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఎక్కడికి వెళ్లినా తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతి వార్డుకు వాటర్ ట్యాంక్ సిస్టంలను ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. జిడిపి ద్వారా రూ.144 కోట్లతో ప్రాజెక్టును తీసుకొస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ఇంచు కూడా ముందుకు తీసుకు వెళ్ళలేదన్నారు. అగ్గిపెట్టెలో చీరను నేసే నైపుణ్యం ప్రపంచంలో ఒక్క చేనేత కార్మికులకే సాధ్యం అవుతుందని వెల్లడించారు. హైదరాబాదు నుంచి డబ్బుల సంచులతో వచ్చి ఎమ్మిగనూరు ప్రజలను కొనాలని చూస్తున్నారని మీరంతా అప్రమత్తంగా ఉండాలని బీవీ ప్రజలకు సూచించారు. నియోజకవర్గ ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను బీవీ జయనాగేశ్వర రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నరసింహులు, టీడీపీ నాయకులు దేవేంద్ర, మిన్నప్ప, నరసింహ దామ, మల్లి, సోడాలా శ్రీను, దామ భీమేష్, సుందర్ రాజు, రంగస్వామి గౌడ్, రామకృష్ణ నాయుడు, కామార్తి మహేష్, ఈరన్న, పట్టా నాగరాజు పాల్గొన్నారు

# అభివృద్ధికి పట్టం కట్టండి..ఫ్యానుకు ఓటు వేయండి



గోనెగండ్లలో ఎన్నికల ప్రచారంలో బుట్టా ప్రతుల్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి పటుపడుతున్న వైఎస్సార్సీపీ పార్టీని మరోసారి ఆదరించాలని వైఎస్సార్సీపీ యువ నాయకుడు బుట్టా ప్రతుల్ కోరారు. గురువారం మండల కేంద్రం గోనెగండ్లలో వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి శ్రీరామ్ నగర్, కొండగేరిలో ఇంటింటికీ తిరిగి పథకాల గూర్చి వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికీ అహర్నిశలు శ్రమించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. మళ్లి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నదే అన్నారు. మండలంలో మరింత అభివృద్ధి జరగాలంటే అంతా కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బందెనవాజ్, మన్సూర్, భాస్కర్ రెడ్డి, మురళి నాయుడు, రవికుమార్ నాయుడు, దొరబాబు, అల్లబండ గౌస్, తిక్కయ్యస్వామి,నాయుడు,ఉమాదనందరెడ్డి, డాక్టర్ శివరాం, నూర్ బాష, చికెన్ రాజా, రహిమాన్, నదిముల్లా, కౌలుట్లయ్య స్వామి, పద్మనాభం, మాబువలి, వెంకటేష్, కమాల్సా, ఉసేన్ పటేల్, శ్రీను, దుబ్బన్న, హనుమన్న, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాల విజయఢంకా



విజయ సంకేతం చూపిస్తున్న విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఎన్‌టీఏ గురువారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కర్నూలు నారాయణ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు మరోసారి విజయ ఢంకా మోగించారని నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం ప్రశంసించింది. నారాయణ కళాశాల విద్యార్థి ఆలిండియా ర్యాంకు-1224, వేదవ్యాస్-1441, సాకేత్‌సాయిమణికంఠ-4652, సాకేత్‌రామ్-6231, ఎమ్.లాస్య-10731, జి.సర్వజిత్-10970, తనూస్‌సాయి-13,432, టి.ప్రణీత-14300, సాయినిఖిల్ రెడ్డి17872, తౌఫిక్‌తారీర్18746,సోహిత్‌రెడ్డి23230 ఆలిండియా ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, డీన్‌లు ఆంజనేయరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, నరసింహరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, విజయమోహన్, సుజాత, జయరామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, సూర్యకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కోచ్‌లతో లలిత కళల శిక్షణ శిబిరం నిర్వహణ పై సమీక్షా సమావేశం

**జెఈఈ మెయిన్ 2024 ఫలితాలలో ఎస్ డి ఆర్ ఆకాంక్ష విద్యార్థుల హవా**
**తిరుగులేని ఫలితాలతో విజయ దుందుభి మోగించిన**
**యస్.డి.ఆర్ ఆకాంక్ష కళాశాల విద్యార్థులు..**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** బుధవారం అర్ధరాత్రి విడుదల చేసిన జె ఈ ఈ మెయిన్స్ 2024 ఫలితాలలో యస్ డి ఆర్ ఆకాంక్ష కళాశాల విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. సి.తేజేశ్వర్ ఆల్ ఇండియా 293 వ ర్యాంకు మరియు ఎం .మోహన కృష్ణ 888 ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఎం .మోహన కృష్ణ 99.95పర్సంటైల్ తో రాయలసీమలోనే మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నాడు. కె.జితేందర్ -99.36 పర్సంటైల్, కె. నాగ పవన్ కుమార్ 97.63 పర్సంటైల్ మరియు వి కార్తికేయ రెడ్డి 96.78 పర్సంటైల్, 22 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ తో అద్భుతమైన ఫలితాలను సాదించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కు ముఖ్య అతిథులుగా డిఎస్ పి రవీంద్రనాథ్ రెడ్డి,డాక్టర్ గెలివి సహదేవుడు, మంజునాథ్ రెడ్డి, సి ఐ మంజునాథ్ రెడ్డి మరియు ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెంకటరామిరెడ్డి విచ్చేసి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిచారు.ఇంతటి అద్భుత ఫలితాలను సాధించుటకు కృషి చేసిన అధ్యాపకులను కళాశాల చైర్మన్‌యస్. కొండారెడ్డి అభినందించారు.ఈ సందర్భముగా అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ ఇంతటి అద్భుత ఫలితాలు రావడానికితమకు బోధించినఅధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం అని అందుకు కృషి చేసిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం కు కృతజ్ఞతలు తెలిపారు.

# రంగు మారిన తాగునీరు

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీ వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజ్‌ట్యాంకు ఎంపిడివో కార్యాలయం వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లుద్వారా( నంద్యాల వాటర్ సప్లయ్ స్కీం) సరఫరా అవుతున్న తాగునీరు రంగుమారిన నీరు పంచాయతీ వాటర్‌మెన్ సరఫరా చేయడం వల్ల ఈనీటిని తాగిన వారు అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందనిప్రజలు భయాందోళనకు గురవుతున్నామని అయా కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలో 10 వేలుకు పైగా జనాభా ఉందన్నారు. అయితే పంచాయతీ సిబ్బంది వారం రోజుల్లో ఒక సారీనీరు పంపింగ్ చేయడం వల్ల ఒకరకమైనదుర్వాసన వెదజల్లుతోందని దీంతో నీటిని తాగేందుకు జంకుతు న్నారు. అంతేకాకుండా దుర్వాసనతో కూడిన నీటిని త్రాగడం వల్ల వాంతులు విరేచనాలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మంచినీటి ట్యాంకులు ట్యాబ్ వద్ద అపరిశుభ్రత నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మంచినీటి ట్యాంకులను కూడా శుభ్రం చేయకపోవడంతో ట్యాంక్ ల్లోపూడిక పేరుకొని పోతుందని అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా గ్రామీణానీటిసరఫరా విభాగం అధికారులు. మండల ఆర్. డబ్ల్యు. ఎస్. ఎఇ . ప్రస్తుతం గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీసుధ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీసుధ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం విడుద లైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించి ఆల్ ఇండియా ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యోగానందరెడ్డి, కళాశాల యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా డోన్ శ్రీసుద జూనియర్ కళాశాల నుండి ప్రప్రథమంగా మెయిన్స్ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఈ విజయానికి సహకరించిన అధ్యాపకులకు, విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం, సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## నారా చంద్రబాబునాయుడిని కలిసిన ధర్మారం మన్నె సుబ్బారెడ్డి



చంద్రబాబును కలిసిన ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్:** గురువారం రాజంపేటకు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి పుష్పగుచ్చం అందించి, మర్యాదపూర్వకంగా కలిశారు.

## సమాజ్ వాది పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా

# డాక్టర్ ఈపనగండ్ల శ్రీనివాసులు నామినేషన్



నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గం సమాజ్ వాది పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన బృందావనం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఈపనగండ్ల శ్రీనివాసులు గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి మల్లికార్జునరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ్ వాది పార్టీ తరపున తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగానని నన్ను గెలిపించాలని ఓటర్లను కోరారు.

# భూమా కిషోర్ రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరిక



వైకాపాలో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి సమక్షంలో గురువారం పలువురు వైకాపాలో చేరారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పి నాగిరెడ్డి పల్లె గ్రామంలో 75 కుటుంబాలుభూమా కిషోర్ రెడ్డి సమక్షంలో వైకోపాలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నగరంలోని ఆదిత్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. 600లమార్కులకు గాను 585మార్కులతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ వాసుదేవయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. తమ పాఠశాలలో అధ్యాపకులు మంచి బోధన చేయడం వల్లే మంచి మార్కులు సాధించారని తెలిపారు. భవిష్యత్తుతలో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను కోరారు.

# టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరిక



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు గెరువారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు.చిట్యాల గ్రామానికి చెందిన నక్క.పులి,నక్క నాగేష్, నామాలకుంట హరిక్రిష్ణ, గజ్జన్న, రాంపల్లి బజారు,గోకులపాడు మాధవకృష్ణ,ఇంకా పలువురు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్.కంగాటి వెంకట రామిరెడ్డి,గ్రామ నాయకులు ఇంకా పలువురు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఎస్ఆర్ కళాశాల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్:** ఎన్‌టీఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్-2024 ఫలితాల్లో నగరంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఎస్ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జి టి.రఘువీర్ తెలిపారు. వివిధ కేటగిరిల్లో జాతీయ స్థాయిలో క.ప్రశాంత్‌రెడ్డిఆలిండియా ర్యాంక్-148, వేదవదన్‌రెడ్డి-1647, మల్లు నాయక్ -1580,బద్రినాథ్‌రెడ్డి- 4476,ఎస్. శివమణి -5954,చరణ్‌తేజ్-8618, సాయిసృజన- 9218, వై.మిథున్‌కుమార్-16858, కార్తీకేయమూర్తి-17320, జయరంగారెడ్డి-19002, షణ్ముకమూర్తి-19213 తోపాటు మరో 30మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటినట్లు తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందాన్ని ఆయన అభి నందించారు. ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, జీఎం రాజేంద్రప్రసాద్, సీఈవో సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రుద్రవరం మండలంలో భూమా అఖిలప్రియ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధిసంక్షేమం జరగాలంటే త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ ఓటర్లను కోరారు. గురువారం రుద్రవరం మండలం ముత్తలూరు, నరసాపురం గ్రామాలలో ప్రజాగుణం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా తాను ఆళ్లగడ్డ నుండి బరిలో ఉన్నానని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భవిష్యత్తు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఈ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి పెద్ద ఎత్తున సంక్షేమం జరుగుతుందన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

### అహోబిలంలో గంగుల సారిక రెడ్డి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అభివృద్ధి అంటే వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి కావాలంటే తన భర్త ఆళ్లగడ్డ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నానిని గెలిపించాలని గంగుల నాని సతీమణి గంగుల సారిక రెడ్డి ఓటరు కోరారు. గురువారం మండలంలోని అహోబిలం గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైకాపా ప్రభుత్వ హయాంలోనే ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని గ్రామాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి కుటుంబానికి ఎంతో మేలు జరిగిందని ఆమె ఓటర్లతో అన్నారు. రానున్న రోజుల్లో కుటుంబాలకు మరింత సంక్షేమం జరగాలంటే తన భర్త ఆళ్లగడ్డ నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సరితారెడ్డి, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్, వైకాపా నాయకులు నాసారివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బూత్ కన్వీనర్లకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్ఈ.రాజవర్ధన్

**డోన్, మేజర్‌న్యూస్ః** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబందించి బూత్ కన్వీనర్లకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా, తూచా తప్పకుండా నిర్వర్తించాలని వైకాపా నాయకులు అన్నారు. గురువారం స్థానిక వైకాపా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బూత్ కన్వీనర్లకు, పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మే 13వ తేదిన జరిగే ఎన్నికలకు ఎవ్వరికి ఇచ్చిన బాధ్యతలను వారు తప్పకుండా చేయాలన్నారు. అలాగే ఓటరు లిస్టుపై కూడా తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. వైస్ చైర్మన్ జాకీర్‌హుస్సేన్, కమలాపురం రాము, పోస్టు ప్రసాద్, దినేష్‌గౌడ్, రాజవర్ధన్, సాధిక్, కురుకుంద హరి, మహేష్, కౌన్సిలర్లు, నాయకులు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ గత 22 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం ఏప్రిల్ 28 వ తేదీ నుండి మే 25వ తేదీ వరకు "కళా సాధన -20 24"పేరిట నిర్వహించడం జరుగుతుంది. ఈశిక్షణ శిబిరంలోశాస్త్రీయనృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయసంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలో గిటార్ ,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం,చక్కటిచేతివ్రాత ,హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు , కవితా గానం, కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది.మే 25 వ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శిబిరంలో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రంఅందజేస్తారు. శిబిరంలో శిక్షణపొందడానికి, ముగింపు ఉత్సవంలోప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ రవికృష్ణ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్ మాట్లాడుతూ వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. యువజన విభాగం అధ్యక్షుడు రంగనాథ్, కోచ్‌లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, వెంకటేష్‌బాబు, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర,శివకుమార్, సతీష్ ,మధు, రాజా,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ రామసుబ్బయ్య శిబిరంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8309735050,9959307424

## తెదేపాకి నాయకత్వ లోపం..

### వైసీపీకి అసమ్మతి పొగ..

### ఎన్నికల్లో గట్టెక్కిదెవరో..?

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మే నెల 13వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని చాగలమర్రి మండలంలో ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలకు కొన్ని సమస్యలు తలనొప్పిగా మారాయి. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న మండల స్థాయి నాయకులు పార్టీని వదిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తెలుగుదేశం పార్టీకి నాయకత్వలోపం ఏర్పడింది అనే భావన ఉంది. ఎలాగైనా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి పట్టు సాధించాలనే మనుగడదా ఉన్న నాయకుల్లో పూర్తిగా నాటుకుంది. ఆ నానుడితోనే తెదేపా శ్రేణులు మండలంలో పార్టీ బలం కోసం పనిచేస్తున్నారనే నానుడు ఉంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో నాయకులు ఎక్కువగాఉండడంతో అసమతి పొగ రాసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదురు కావచ్చని భావిస్తున్నారు. ఆ పార్టీలో మండల స్థాయి నాయకులు ఒంటెద్దు పోకడ వల్ల రోజు రోజుకు అసమ్మతి సెగలు పెరుగుతున్నాయి. ఈ అసమతి సెగలు వాలంటీర్ల నియామకం నుండే పెరిగి పెట్రేగిపోతున్నాయంటే అతిశయోక్తి కాదు, ఈ అసమ్మతిసెగలు నాయకుల్లోనే కనిపిస్తాయి, ఈ అసమతితో స్థానిక సంస్థల్లో రాంపల్లి, మద్దూరు, చింతలచెరువు గ్రామాలలో సర్పంచ్ పదవులను కోల్పోవడం గమనార్హం మండలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన సంక్షేమ పథకాలు తో లబ్ధి పొందిన ప్రజలలో మాత్రం కనిపించకపోవడం ఆ పార్టీకి లాభంగా మారుతాయి. 2019 ఎన్నికల్లో చాగలమరి మండలం నుండి ఈ పార్టీకి అత్యధిక మెజార్టీ కైవసం చేసుకుంది. నియోజకవర్గంలో టిడిపికి పట్టున్న మండలాల్లో చాగలమరి ఒకటి , 2019 ఎన్నికల్లో చాగలమర్రి మండలం వైసిపికి అత్యధిక ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో వైసీపీ నాయకుల మధ్య అసమతి ఎక్కువ రాసుకోవడంతో ప్రజలను ఓట్లు అడిగేందుకు ఇరు నాయకత్వాలు సమ్మతితో వస్తే ఎంతైనా బలం చేకూరుతుంది. ఆది నాయకులు చొరవ తీసుకొని అసమతిగా ఉన్న నాయకులతో చర్చించి పరిష్కరించకపోతే ఇబ్బందులు ఎదురు కావచ్చని పలువురు భావిస్తున్నారు. 2019 కి ముందు టిడిపికి బలమైన నాయకులు ఉండి విజయం కోసం పనిచేస్తూ పోరాడిన టిడిపి నాయకులు బలహీనపడడం తో 2019లో వైఎస్ఆర్ సీపీకి బలం పుంజుకొని నాయకత్వమును పటిష్టపరచుకొని తిరుగులేని ఆధిక్యతలో ఉంది. అసమ్మతి సెగతో, వైఎస్ఆర్సిపికి, నాయకత్వలోపంతో టిడిపి ఉన్నాయి. ఈ రెండు ప్రధాన పార్టీల సమస్యలు ఎవరికి శాపంగా మారుతాయో, ఎవరికి వరంగా మారుతాయో ఫలితాలు వెల్లడయ్యే వరకు వేచి చూడాల్సి ఉంది.

## బివి మోహన్ రెడ్డిలాంటి మంచి విజన్ ఉన్న నాయకుడు బీవీనే

- 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండే జయనాగేశ్వరరెడ్డినే గెలిపించండి
- ప్రజల్లో ఉన్న నాయకుడు కావాల్నా? హైదరాబాదులో ఉంటున్న నాయకురాలు కావాల్నా? తేల్చుకోండి
- కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ వ్యాఖ్యలు
- కోట్లాది రూపాయల బ్యాంకు రుణాలను మాఫీ చేసుకోవడానికే ప్రత్యర్థి అభ్యర్థి ఆరాటం
- చేనేతల ఆత్మీయ సభలో వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకపై ఎంపీ పరోక్ష విమర్శలు



చేనేతల ఆత్మీయ సభలో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్‌న్యూస్:** బీవీ కుటుంబం అంటే.. బీసీలందరికీ సొంతిల్లు లాంటిది. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలు వాళ్ల సొంత చుట్టాలులాంటివారు. ఒక మోదీ, ఒక అన్న ఎన్టీఆర్, ఒక చంద్రబాబు, ఒక బీవీ మోహన్ రెడ్డిలా విజన్ ఉన్న ఒకే ఒక్క మంచి నాయకుడు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డే అని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ అన్నారు. ఎమ్మిగనూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని స్థానిక మాచాని సోమప్ప నగర్ లో చేనేతల కుటుంబాలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ సంజీవ్‌కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొంగతి లక్ష్మీనారాయణ, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్, బీజేపీ జిల్లా కార్యదర్శి నరసింహులు హాజరయ్యారు. ఈసందర్భంగా భారీగా హాజరైన చేనేతలను ఉద్దేశించి కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ వైసీపీ ప్రభుత్వంపై ఆసక్తికర వ్యాఖ్యలుచేశారు. చేనేతల అభ్యర్థిని నిలబెట్టి చేనేతల ఓట్లను వేయించుకోవాలి.. వాల్మీకి అభ్యర్థిని నిలబెట్టి వాల్మీకుల అందరి ఓట్లను కొల్లగొట్టాలి..ఇలా కుల,కులానికి అభ్యర్థిని నిల బెట్టి ఓట్లు వేయించుకున్న తర్వాత ఇదే సామాజిక న్యాయం అంటూ వైసీపీ వాళ్లు ఊదరగొడతారు. అయి తే వైసీపీ పాలనలో బీసీలకు పదవులు ఉంటాయి, కానీ అధికారం మాత్రం ఉండదు. పెత్తనం అంతా పైవారి చేతుల్లోనే ఉంటుందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. మేం నవరత్న పథకాలు ఇచ్చాం, బీసీలకు టికెట్లు ఇచ్చి నాం, మహిళలందరినీ లక్షాధికారులను చేసినాం కనుక మీరందరూ ఓట్లు వేయండని వైసీపీ పాలకులు అంటున్నారు. కానీ ఇది ఒక పచ్చి అబద్ధం అన్నారు. నవరత్న పథకాలను తీసుకుని మీలో ఎంతమంది లక్షాధికారులు అయ్యారో తనకు చెప్పాలని ఎంపీ మహిళలను ప్రశ్నించారు.ఎమ్మిగనూరులో 3300 మంది చేనేత కార్మికులు ఉంటే కేవలం 1300 మందికి మాత్రమే నేతన్న నేస్తం ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ఇంట్లో ఇద్దరు చదువుకునే పిల్లలు ఉంటే ఒకరికి మాత్రమే అమ్మఒడి, విద్యా దీవెన వస్తుంది, అదేవిధంగా ఒక ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే ఒకరికి మాత్రమే పెన్షన్ వచ్చే పరిస్థితి ఉందని ఆయన ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు నెలకొల్పడంలాంటివి ఉండవు. ఎందుకంటే పేదలు ఎప్పుడూ దేహీ దేహీ అంటూ ఉండాలి, ఏదైనా పథకాలు ఇస్తే ఓట్లు వేయించుకోవాలన్న తాపత్రయమే తప్ప, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచన వైసీపీ పాలకులకు ఏమాత్రం లేదని విమర్శించారు. వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకను ఉద్దేశించి సంజీవ్‌కుమార్ కొన్ని పరోక్ష విమర్శలు చేశారు. ఎమ్మిగనూరులో ప్రత్యర్థి అభ్యర్థి గెలిస్తే హైదరాబాదుకు వెళుతుంది.. కానీ ఓడిపోతే కనిపించకుండా వెళుతుంది అంటూ ఎద్దేవా చేశారు. ఆమె ఎమ్మిగనూరు ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి రాలేదని వ్యాఖ్యానించారు. కేవలం రూ.350 కోట్ల బ్యాంకు రుణాలను, తనకు ఉన్న అప్పులను మాఫీ చేసుకోవడానికి మాత్రమే ఆమె రాజకీయాల్లోకి వచ్చిందని ఆరోపించారు. ప్రజలకుఅందుబాటులో ఉండే మంచి నాయకుడు కావాల్నా? లేకపోతేప్రజలకు దూరంగా హైదరాబాదులో ఉంటున్న నాయకురాలు కావాల్నా ప్రజలే తేల్చుకోవాలని ప్రజలకు సూచించారు. 30 నుంచి 40 వేల ఓట్ల మెజారిటీతో బీవీ జయనాగేశ్వరరెడ్డి ఘన విజయం సాధిస్తారని సర్వేలు చెబుతున్నాయని వెల్లడించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఎన్డీఏ కూటమి తరపున సైకిల్ గుర్తుకు ఓటు వేసి, ఎంపీ అభ్యర్థి నాగరాజును, ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి జయనాగేశ్వరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఎంపీ సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చేనేత మహిళలు, కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



కర్నూలు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా

# నామినేషన్ వేసిన రాంపుల్లయ్యయాదవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లక్కీటూ పీజీ రాంపుల్లయ్యయాదవ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావుతో కలిసి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రాంపుల్లయ్యయాదవ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.సృజనకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అదే విధంగా కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా షేక్ జిలానీబాష నామినేషన్ వేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి భార్గవతేజకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ఒక జాతీయ కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ హయాంలోనే శాశ్వత పనులు చేపట్టడం



కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న పీజీ రాంపుల్లయ్యయాదవ్

జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టును టీడీపీ, వైసీపీ గాని పూర్తి చేయలేదంటే ఆ ప్రభుత్వాల అసమర్థత పాలన తెలిసిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా నాయకత్వంలో రాష్ట్రంలో అధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మాజీ



కర్నూలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న షేక్‌జిలానీబాష

చైర్మన్ పీజీ నరసింహులుయాదవ్, పీజీ లోకనాథ్‌యాదవ్, డీసీసీ కో-ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్‌ఖాజాహుసేన్ పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం కల్లూరు అర్బన్ పరిధిలోని 19వవార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వై.ఎస్.జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ పరిధిలోని పలువురు కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ ఆదివారం సాయంత్రం జీ తెలుగులో హనుమాన్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్‌హిట్ పాన్ ఇండియా సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న సెన్సేషనల్ మూవీ హనుమాన్, డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత నిరంజన్‌రెడ్డి సమర్పణలో రూపొందిన ఈ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ అందిస్తోంది. జీ తెలుగు ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో రూపొందించిన హనుమాన్ చిత్రాన్ని ఆస్వాదించడానికి మీరు సిద్ధంగా ఉండండి. బుల్లితెరపై హనుమాన్ ఆగమనం ఈ ఆదివారం(ఏప్రిల్28) సాయంత్రం 5.30గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ప్రేమ, ధైర్యం, దైవత్వంలో ముడిపడి ఉంటే హనుమాన్ సినిమా ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. ఈ వారంతాన్ని మరింతన స్పెషల్ చేసేందుకు సూపర్ హిట్ సినిమా హనుమాన్‌తోపాటు మరిన్ని సర్‌ప్రైజ్‌లను అందిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫీ కాంటెస్ట్‌లో కళ్లు చెదిరే కిచెన్ ఐటమ్స్‌ను బహుమతులుగా పొందవచ్చు.

## టీడీపీలో చేరిన డాక్టర్ కావ్య

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ 41వవార్డుకు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య గురువారం పాణ్యం ఎమ్మెల్యే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఆమెతోపాటు పలు కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. గౌరుచరితారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, టీడీపీ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన దృశ్యం

## మలేరియా దినోత్సవంపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలిలో గురువారం తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవంపై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, హెల్త్ సూపర్‌వైజర్‌లు వెంకటరమణమ్మలు, నాగమ్మలు మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులను సిబ్బందికి వివరించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలను తప్పనిసరిగా వైద్యసిబ్బంది గ్రామాలలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి, ఫార్మాసిస్టు రమేష్, హెల్త్ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న స్వామిజీ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలి మండలం స్వామిజీ యోగేష్ గురువారం జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. గుండ్లకొండ గ్రామానికి చెందిన మీసాల సూరి కుమారుడు నరేష్, హారిక వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

## టీడీపీ జిల్లా వాల్మికి సాధికారత కన్వీనర్ వైసీపీలోకి చేరిక..

**ఆలూరు,మేజర్ న్యూస్:** కర్నూల్ జిల్లా టిడిపి వాల్మికి సాధికారత కన్వీనర్ మాజీ ఎంపిటిసి భాస్కర్ నాయుడు టీడీపీ నుండి వైసీపీ లోకి చేరారు.గురువారం ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి ఆధ్వర్యంలో ఆలూరుకు చెందిన భాస్కర్ నాయుడు తోపాటు వంద కుటుంబాలు వైసీపీలోకి చేరాయి.ఈ సందర్భంగా విరుపాక్షి వారికి వైసిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీలో వాల్మీకులకు స్థానం లేదని ఆలూరు ఎమ్మెల్యే,ఎంపి టికెట్ లు వాల్మీకులకు కేటాయిస్తే టిడిపి నాయకుడు చంద్రబాబు బిసిలను గుర్తిస్తామని చెబుతూ ఉన్న జిల్లా అధ్యక్షుడిని తేసివేసి రెడ్లకు కేటాయించారని అన్నారు.అలాగే వాల్మీకులకు గెలిచే స్థానాలు కేటాయించకుండా కుట్రలు పన్నారని



టిడిపి నుండివైసిపి లో చేరిన భాస్కర్ నాయుడు కు కండువా వేస్తున్న విరుపాక్షి.

అన్నారు.ఆలూరు లో 65 వేలకు పైగా వాల్మీకులు ఉన్నా టీడీపీ టికెట్ ఇవ్వలేదన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు అరికెర వీరేష్,వైస్ సర్పంచ్ రవితేజ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేలంపాట సొమ్ము ప్రభుత్వ ఖజానాకు జమ



**కోడుమూరు మేజర్న్యూస్:** కోడుమూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ అయిన వాహనాలను గురువారం వేలం వేశారు. ఈ వేలంపాటలలో వచ్చిన రూ 33,158 లను ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు తెలిపారు. కర్నూల్ అసిస్టెంట్ ఎంఫైర్స్మెంట్ సూపరింటెండెంట్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలంపాటలల్లో సిఐ రామాంజనేయులు,యస్ఐ అలీబాగ్ లు తెలిపిన సమాచారం మేరకు మొత్తం 3 మోటార్ సైకిళ్ళు, 5 మోపెడ్ లకు ప్రభుత్వం వారు నిర్ణయించిన ధర రూ. 23,500 కాగా, వేలంపాటలో రూ. 28,100 ఆదనముగా జీ.ఎస్.టి రూ. 5058 వెరసి మొత్తం రూ. 33158 ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరిగింది. అదేవిదంగా కోడుమూరు సబ్ స్టేషన్ ఎన్ఫోర్మెంట్ పరిదిలోని వివిద కేసులలో సీజ్ అయినటువంటి నాటుసారా,మద్యము అసిస్టెంట్ ఎన్ఫోర్మెంట్స్ సూపర్డెంట్, స్పెషల్ ఎన్ఫోర్మెంట్స్ ఆధ్వర్యంలో సీజ్ అయిన ఇతర రాష్ట్రాల మద్యం 17 కేసులలో 142 లీటర్లు, ఆంధ్ర రాష్ట్ర మద్యం 18 కేసులలో 39 ,78 లీటర్ల మద్యం,13 కేసులలో 163 నాటు సారా మద్యాన్ని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## వైయస్సార్సీపీ లో చేరిన ప్రబోధా సేవాసమితి సభ్యులు

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక గారి సమక్షంలో శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధనంద స్వామి వారు,34 వార్డు ఇన్చార్జి విశ్వనాథ్ రమేష్ ఆధ్వర్యంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు రవిప్రకాష్,నర్సప్ప, గజేంద్ర శీను, చిన్న లింగన్న, రామకృష్ణ,జగదీష్, రామకృష్ణ, రాజశేఖర్,రవి మరియు వీరితోపాటు సుమారు 80 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని సాదరంగా పార్టీ కండువాలు కప్పి వైసీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ జగనన్న ఆశయాలు అనుగుణంగా పని చేసి వైసీపీ గెలుపుకు సహకారం అందించాలన్నారు.

## వైసీపీ గెలుపులో వాలంటీర్లు, జేసిఎస్ కన్వీనర్లదే కీలక పాత్ర

**ఆలూరు జేసిఎస్ కన్వీనర్ల సమావేశంలో జిల్లా కన్వీనర్ సురేంద్ర రెడ్డి, విరుపాక్షిలు**

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైఎస్సార్సీపీ గెలుపులో ప్రధాన పాత్ర పోషించాల్సింది వాలంటీర్లు,గృహ సారతులే నని జిల్లా జేసిఎస్ కన్వీనర్ తెర్నకల్ సురేంద్ర రెడ్డి,ఆలూరు వైసిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి లు అన్నారు.గురువారం ఆలూరులో జేసిఎస్ మండల కన్వీనర్లు,వైసీపీ పార్టీ మండల కన్వీనర్లు,జడ్పిటిసి,ఎంపిపిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడు మళ్లీ తలెత్తుకొని జీవించాలంటే రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి రావాలని అలాకాక పోతే పేదవాళ్ళు లబ్ది పొందుతున్న పథకాలు నిలిచిపోయినట్లే అని వారు తెలిపారు.రాష్ట్రంలో ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా వారి ఖాతాలోకి నగదు జమ అవుతుందని పెన్షన్ లకు,జగనన్న ఇళ్లకు ఇలా ప్రతి పనికి వారి ఇంటికి నేరుగా వాలంటీర్లు వెళ్లి వారికి ఏ పథకాలు అందలేవో తెలుసుకొని మళ్లీ సచివాలయంలో దరఖాస్తు చేస్తారని అలాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తే టీడీపీ నాయకులు వాలంటీర్ల పై విరుచుకు పడ్డారని అన్నారు.వారిని తొలగించాలని ఎన్నికల కమీషన్ కు పిర్యాదు చేశారని అన్నారు.ప్రతి గ్రామంలో జగనన్న లబ్ది దారులను గుర్తించాలని నియోజకవర్గంలో రెండు లక్షల మంది



మేము సిద్ధం కరపత్రాలను చూపుతున్న వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి, సురేంద్రరెడ్డి

నేరుగా జగనన్న సంక్షేమ పథకాలు లబ్ది పొందారని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో ప్రజలు వైసీపీ వైపు చూస్తున్నారని అన్నారు. చాలా మంది టీడీపీ నాయకులు తనకు టచ్ లో ఉన్నారని తెలిపారు.టీడీపీలో చాలా మంది నాయకులకు గౌరవం ఇవ్వడం లేదని బాహుటంగా చెబుతున్నారని అన్నారు.కావున వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరో 20 రోజులు కష్ట పడాలని వారు కోరారు.అలాగే వైసీపీ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిశీలకులు శ్రీనివాస రెడ్డి,మండల కన్వీనర్ మారయ్య, జానార్ధన్ నాయుడు, రామిరెడ్డి,శేషప్ప, తపాల శీను, షఫీవుల్లా, ఇషాక్,లోకనాథ్,ఓబులేసు, నాగప్ప,చంద్ర శేఖర్, వెంకటేష్,శ్రీరాములు, రామాంజనేయులు పాల్గొన్నారు



తెదేపాలోకి చేరిన బేల్డోన సర్పంచ్ గోవిందుతో వీరభద్ర గౌడ్

## తెదేపాలోకి బెల్డోణ సర్పంచ్ గోవిందు, మరో 50 కుటుంబాలు చేరిక...

**చిప్పగిరి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ లోకి చిప్పగిరి మండలం బెల్డోన గ్రామ సర్పంచ్ సావిత్రి,గోవిందులతో పాటు సీనియర్ నాయకులు గోపాల్,వార్డు మెంబర్లు గిరి,గోవర్ధన్ ,రాము యాదవ్ యువకులు వైసీపీ నుండి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్,జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడులు సమక్షంలో టీడీపీలోకి చేరగా వారికి వీరభద్ర గౌడ్ టీడీపీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం కోసం గతంలో కృషి చేశామని వర్గ విభేదాలతో పార్టీకి దూరంగా ఉన్నామని వీరభద్ర గౌడ్ తమకు అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జరగబోయే ఎన్నికల్లో తెదేపా కోసం కృషి చేస్తాం..

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేస్తామని కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పంచాలంగాల నాగరాజును,ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ ను గెలిపించుకోవడానికి శాయశక్తులా పోరాడుతామని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు తెలిపారు.గురువారం దేవనకొండ మండలం జిల్లేడబుడకల గ్రామంలో వారి నివాసంలో ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు ప్రత్యేకంగా కలిసి వారిని తన గెలుపునకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తెదేపా గెలుపుకోసం కృషి చేస్తామని మూడు నియోజకవర్గాల పరిధిలో ఉన్న తమ అనుచరులు తెదేపా గెలుపుకోసం పోరాటం చేస్తున్నారని అన్నారు.అయితే ప్రతి సారి ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకోసం మేము ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తున్నా ఎన్నికల తర్వాత తమను గుర్తించడం లేదని తమను నమ్ముకొని ఉన్న కార్యకర్తలను ఆపద సమయాలలో ఆదుకోవాలని వారు కోరారు.సమావేశంలో కురువ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ,రఘులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

### కాటసానిఉమామహేశరమ్మ



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** సంక్షేమప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి అని కాటసాని ఉమామహేశ్వరమ్మ అన్నారు.గురువారం మండల పరిధిలోని కాల్వ, కాల్వబుగ్గ, గుడుంబాయితాండ గ్రామాలలో కాటసాని ఉమామహేశ్వమ్మ ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్న అభివృద్ధి జరగాలన్న ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు ఎంపి పోచ బ్రహ్మానంద రెడ్డికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి కర్నూల్ నగర డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక జడ్పిటిసి సభ్యుడు రంగనాథ్ గౌడ్ ఎంపీపీ తిప్పన్న జెసిఎస్ కన్వీనర్ లోటర్ భాష , సింగల్ విండో చైర్మన్ నాగ తిరుపాల్ కాల్వ గుడుంబాయి తాండ సర్పంచులు పెద్ద వెంకటేశ్వర్లు, దీప్తి భాయ్ ఎంపిటిసి సభ్యులు నాగిరెడ్డి, వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు,భాస్కర్ నాయుడు,సుల్తాన్, శీను నాయక్, మద్దిలేటి నాయక్ సుబ్బా నాయక్, శక్రునాయక్,జీకే వెంగన్న వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై సెబ్ పోలీసుల దాడులు

### – 170 లీటర్ల నాటుసారా, 8,900లీటర్ల నాటుసారా బెల్లం ధ్వంసం



నాటుసారాను ధ్వంసం చేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌చార్జి అడిషనల్ ఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో కర్నూలు సెబ్ సూపరింటెండెంట్ ఎస్.రవి కుమార్ పర్యవేక్షణ లో గురువారం సెబ్ పోలీసులు బంగారుపేటలోని నాటుసారా స్థావర్ధాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 170లీటర్ల నాటుసారా, 8,900కేజీల నాటుసారా బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే అక్రమ నాటుసారా తయారీ, అక్రమంగా మద్యం రవాణా, విక్రయాలకు పలుమార్లు పాల్పడే వ్యక్తులపై పీడీయాక్టులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు.

## నది తీరంలో దాహార్తి తీర్చే చర్యలు శాశ్వతం చేస్తా

### ప్రతి పల్లె అభివృద్ధి నా లక్ష్యం : బుట్టా



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తుంగభద్రా నది తీరంలో దాహార్తిని తీర్చే బాధ్యతను తీసుకుంటానని, అందుకు శాశ్వత పరిష్కారం చేపడతానంటూఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. గురువారం నందవరం మండలం నాగలదిన్నె గురజాల, రాయచోటి గ్రామాల్లో రోడ్ షో లు నిర్వహించడం జరిగింది. ప్రతి పల్లె అభివృద్ధి చెయ్యడం నా ముందున్న ప్రధాన కర్తవ్యం అన్నారు. బుట్టా చేపట్టిన రోడ్ షోల%ఎబ% బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకసారి తనకు అవకాశం ఇవ్వండి. ఎమ్మిగనూరు నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని,మీకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి మీకు సేవలు చేసుకుంటానని అన్నారు.మే 13 న జరగబోయే ఎలక్షన్లలో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనతో పాటు ,ఎంపీ అభ్యర్థి అయి న బి.వైరామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. వైకాపా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బు ట్టా రేణుకమ్మ గెలుపుతో జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నదే మనలా కర్తవ్యమన్నారు.. ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆశీస్సులతో నిలబడిన చేనేత బిడ్డ బుట్టా రేణుక గెలుపునాగలదిన్నె నుండి నాంది పలకాలన్నారు. ఈ ప్రచారంలో బుట్టా శివ నీలకంఠ,మండల అధ్యక్షులు బిఆర్ బసిరెడ్డి, కనకవీడు లక్ష్మి కాంత్ రెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు విరుపాక్షి రెడ్డి, శరత్ గురజాల నరసింహారెడ్డి, రాయచోటి నరసింహారెడ్డి,సర్పంచ్ వీరస్వామి, లక్ష్మి, హజ్ కమిటీ డైరెక్టర్ అత్తవుల్లా, లింగమూర్తి రమేష్,ప్రభాకరు, తిమ్మప్ప, రాజేషు నాగప్ప,ఆయా గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఆదిత్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### వాసుదేవయ్య, పాఠశాల ప్రిన్సిపాల్



**కల్లూరు మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కర్నూల్లోని ఆదిత్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు.600 మార్కులకు 585 మార్కులతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో ఆదిత్య పాఠశాల ప్రిన్సిపాల్ వాసుదేవయ్య విద్యార్థులను అభినందించారు. గురువారం తమ పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వాసుదేవయ్య మాట్లాడారు. అధ్యాపకులు మంచి భోధన చేయడం వల్లే మంచి మార్కులు సాధించామని విద్యార్థులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వాసుదేవయ్య విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, హఫీఫా, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మూసానుపల్లె, కాత్రికి మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపడుతాం



యువతులకు టీడీపీ పథకాలపై విస్తరిస్తున్న వీరభద్ర గౌడ్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేయాలని ఆలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్ అన్నారు. గురువారం ఆలూరు మండలం లోని మూసాను పల్లె, కాత్రికి,కమ్మరచేడు, మనేకుర్తి,అంగసకల్లు, మరకట్టు గ్రామాల్లో భవిష్యత్తు కు గ్యారంటీ పథకాలను వివరించారు.యువతులకు గ్యాస్ సిలెండర్ లు,ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటిలో మహిళకి నెలకు 1500 అందిస్తామని తెలిపారు.అలాగే మూసానుపల్లె,కాత్రికి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని దానివల్ల రెండు గ్రామాల ప్రజలు రాకపోకలకు అనుకూలంగా ఉంటుందని అన్నారు.అలాగే మనేకుర్తి గ్రామంలో తెదేపా బిసి సెల్ రాష్ట్ర నాయకులు మనేకుర్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్, నారాయణ, గోపాల్, సోమశేఖర్, లక్ష్మన్న, మద్దిలేటి యాదవ్, వెంకటేష్, దేవేంద్రప్ప, వెంకన్న, శేకన్న, సర్పంచ్ యల్లప్ప, రాజశేఖర్, లింగన్న, దేవేంద్ర, నాగరాజు, వలి, దేవన్నలు పాల్గొన్నారు.

## వాలంటీరు పోస్టు ఇవ్వలేదని ఎమ్మెల్యే పదవికి నామినేషన్

### – ఆ అభ్యర్థి వివరాలను 12000ల మంది నెట్టింట్లో వెతికారు
### – భళా అనిపిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి ఇలియాస్



నామినేషన్ వేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి ఇలియాస్ పాత చిత్రం

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వంలో తనకు వాలంటీరు పోస్టు ఇవ్వలేదని బండిఆత్మకూరుకు చెందిన ఒక యువకుడు ఏకంగా ఎమ్మెల్యే పదవికి నామినేషన్ వేసిన సంఘటన బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశముగా మారింది. తనకు అర్హత ఉన్నా గ్రామ వైసీపీ నాయకులు వాలంటీరు పోస్టు రాకుండా అడ్డు పడ్డారని నాలుగైదు సార్లు వాలంటీరు పోస్టుకు అప్లయి చేసుకున్నా తన అప్లికేషన్ తిరస్కరించారని ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బండిఆత్మకూరు యువకుడు ఇలియాస్ తెలిపాడు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇండిపెండెంట్ అభ్యర్థిగా 23వ తేది మంగళవారం నామినేషన్ వేసినప్పటి నుండి నెట్టింట్లో ఆ అభ్యర్థిపై చర్చలు, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలలో ఆసక్తి పెరిగింది. నామినేషన్ వేసిన కేవలం రెండు రోజులలోనే నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 12 వేల మందికి పైగా ఓటర్లు అతని నామినేషన్ పత్రాలు నెట్టింట్లో పరిశీలించారు. ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిపై నియోజకవర్గంలో ఇంత పెద్దస్థాయిలో ఓటర్లు వెతకడం చర్చనీయాంశంగా మారింది. వాలంటీరు పోస్టు ఇవ్వడంలో రాజకీయ జోక్యం అధికంగా ఉండడమే కారణమని ఇలియాస్ తెలిపారు. రానున్న రోజుల్లో సోషల్ మీడియా, నిరుద్యోగులతో, పేచాయ్ కార్యక్రమాల ద్వారా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తానని అభ్యర్థి తెలిపాడు.

సూర్య
శుక్రవారం | 26 ఏప్రిల్ 2024

## తెలుగుదేశం పార్టీలోకి ముఖ్య నాయకుని చేరిక



టీడీపీలోకి చేరుతున్న మద్దిలేటి గౌడ్

**అవుకుమేజర్,న్యూస్ః**

మండల కేంద్రమైన అవుకులోని వై.ఎస్.ఆర్.సి.పి ముఖ్య నాయకులు మద్దిలేటి గౌడ్ గురువారం బనగానపల్లె మాజీ శాసన సభ్యుడు బి.సి జనార్ధన్ రెడ్డి సమక్షంలో అవుకులోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోనికి జనార్ధన్ రెడ్డి ఆహ్వానించారు. అంతేకాకుండా మహిళా నాయకురాలు వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో పలువురు మహిళలు, కార్యకర్తలు గురువారం తెలుగుదేశం పార్టీలోకి బిసి జనార్ధన్ రెడ్డి సమక్షంలో చేరారు. వారికి కూడా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఐ.వి పక్కీరారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయ భాస్కర్ రెడ్డి, మొల్ల రామిరెడ్డి, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పా గెలుపు కోసం గ్రామాలోకి కుటుంబ సభ్యులు

**– పార్నపల్లెలో ప్రచారం చేసిన శిల్పా కుటుంబ మహిళలు**



పార్నపల్లెలో ప్రచారం నిర్వహించిన శిల్పా కుటుంబ మహిళలు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :**

– శ్రీశైలం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి గెలుపు కోసం కుటుంబీకులు మండలంలోని పార్నపల్లె గ్రామంలో ప్రచారం నిర్వహించారు. శిల్పా కుటుంబ మహిళా సభ్యులు రమామహేశ్వరి (వైసీపీ పార్టీ స్టేట్ డైరెక్టర్), హరిత, శ్రీవాణిలు గురువారం పార్నపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి శిల్పా గెలుపు కోసం ప్రజల నుండి మద్దతు కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శిల్పా చక్రపాణిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామ సర్పంచ్ షబ్బీర్ అహ్మద్ వైస్ సర్పంచ్ రామలింగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ప్రచారాన్ని నిర్వహిస్తూ వైసీపీ ప్రభుత్వం వల్ల ప్రజలు పొందిన సంక్షేమ పథకాల వివరాలను తెలుపుతూ మళ్ళీ సంక్షేమ ప్రభుత్వం రావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. వీరితో పాటు గ్రామ వైసీపీ నాయకులు జగనాథ్‌రెడ్డి,జనార్ధన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో పోలీసుల అత్యుత్సాహం

**–విలేకరులకు సైతం ఆంక్షలు విధించడం గమనార్హం**

**–ప్రధానరోడ్డును బ్లాక్ చేసిన పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్**

**మంత్రాలయంమేజర్‌న్యూస్ః**

దక్షిణ భారతదేశంలో మంత్రాలయం సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ఇక్కడ సజీవంగా కొలువై ఉన్న జగద్గురువులు శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకొని తరించేందుకు దేశ, విదేశాలనుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చిపోతుంటారు. ఇలాంటి పుణ్యక్షేత్రంలో ఎన్నికల నామినేషన్లను పురస్కరించుకొని గత మూడు రోజులుగా స్థానిక సీఐ ఎరిపావలి ట్రాఫిక్ అంక్షలు విధించారు. ప్రధాన రోడ్లపై వాహనాలు, భక్తులు, స్థానికుల రాకపోకలను నిషేధించడం జరిగింది. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ప్రతి విషయాన్ని సేకరించేందుకు జర్నలిస్టులు పలు ప్రాంతాల్లో తిరుగుతుంటారు. అయితే కొత్తగా మంత్రాలయంకు బదిలీపై వచ్చిన సీఐ ఎరిపావలి ఒక నియంతలా ప్రవర్తిస్తూ వార్తల కవరేజికి వెళ్ళు విలేకరులను సైతం అడ్డగించడం జరుగుతోంది. గతంలో ఎంతో మంది నిష్ణాతులైన పోలీసు అధికారులు ఇక్కడ విధులు నిర్వహించారు. అయితే వారు ఏనాడూ విలేకరులకు ఆంక్షలు విధించలేదు. విలేకరులు సమాచార సేకరణ నిమిత్తం పలు చోట్ల తిరుగుతుంటారు. అలాంటి వారిని నియంత్రించాలని చూస్తున్న సీఐ ఎరిపావలి ఆలోచన సరైనది కాదు. వివిపీలు వస్తుంటారు పోతుంటారు కానీ విలేకరులు స్థానికంగా ఉంటారు. వారు నిరంతరం వార్తల సేకరణకు తిరుగుతుంటారు. అలాంటి వారిని కూడా నియంత్రించాలని చూడటం సబబు కాదు. దీనిపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది వాస్తవ విషయం.

# ఈ ఎన్నికల్లో మండల సమస్యల పరిష్కారాలు లభించేనా?



పూర్తి కాని ఓంకార క్షేత్ర రహదారి పనులు

**– ఐదేండ్లుగా పూర్తికాని ఓంకార క్షేత్ర రహదారి పనులు**

**– జీసీ పాలెం వద్ద వాగుపై బ్రిడ్జి నిర్మాణంపై హామీ ఎక్కడా?**

**– మండలంలో తెరపైకి మైనారిటీ షాధిఖానా నిర్మాణం**

**– మండల సమస్యలపై రాజకీయ నాయకుల దగ్గరి నుండి హామీ లభిస్తుందా?**

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :–**

ఐదేండ్ల వైసీపీ ప్రభుత్వ పాలన ముగిసి మరోమారు ఎన్నికలలో ప్రజల మద్దతు కోసం నిలబడింది. నియోజకవర్గంలో శిల్పా చక్రపాణిరెడ్డి ఎమ్మెల్యేగా పూర్తిస్థాయిలో ఐదేండ్ల ఎమ్మెల్యేగా కొనసాగి మరోసారి ఎమ్మెల్యేగా నిలబడ్డారు. ప్రజాక్షేత్రంలో బలం పోగుచేసుకోవడానికి అన్ని విధాలుగా అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. మరోవైపు టీడీపీ అభ్యర్థి కూడా గత ఎన్నికలలో జగన్ గాలి వాటం ఓటమికి టీడీపీ పార్టీలో అధికార పక్షం నాయకుల చేరికలతో బలంగా కనిపిస్తుంది. అభ్యర్థులందరూ తమ తమ పార్టీల గెలుపుపై మాట్లాడుకుంటున్నారే కాని నియోజకవర్గంలోని, బండిఆత్మకూరులోని సమస్యలపై పరిష్కారంపై ఎవరూ నోరు విప్పడం లేదు. అడపాదడపా టీడీపీ నాయకులు మండల సమస్యల పరిష్కారం చెప్తున్నప్పటికి స్పష్టమైన హామీ ఇప్పటి వరకు జరుగలేదు. మండలంలో ప్రధానంగా ఐదేండ్ల నుండి పరిష్కారం కాని ఓంకార క్షేత్ర రోడ్డు నిర్మాణం పెండింగ్‌లోనే ఉంది. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులు ఓంకార క్షేత్ర రహదారిని చూసి శివ దర్శనం చేసుకోలేక వెనుదిరిగిపోతున్నారు. గత టీడీపీ ప్రభుత్వం డబల్ రోడ్డు మంజూరు చేసినప్పటికి ఇప్పటికి పనులు అంతంత మాత్రంతోనే ముగిశాయి. అలాగే జీసీపాలెం దగ్గర ఉన్న లంజవాగుపై వంతెన నిర్మాణం చేయకపోవడంతో వర్షాకాలంలో నీటి ఉధృతికి వాగు దాటుతూ కొట్టుకొనిపోయిన సందర్భాలు ఉన్నాయి. రైతులు పొలాల పనులకు వెళ్ళాలంటే బాగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీటిపై నాయకుల నుండి స్పందననే కరువైంది. అలాగే మండలంలో మైనారిటీలను చీల్చి ఓటరు బ్యాంకుగానే వాడుకుంటున్నారుగాని ఈద్గా కాంపౌండుకు, మైనారిటీల షాదిఖానా నిర్మాణం కోసం యువత నుండి పెద్ద ఎత్తున చర్చలు జరుగుతుంది. వీటిపైన కూడా ప్రధాన పార్టీ అభ్యర్థులు స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా తెలుగుగంగ ఆయకట్టు కింద ఉన్న రైతులకు గత ఐదేండ్ల వైసీపీ పాలనలో మూడేండ్లు వరుసగా రెండో పంటకు నీరు అందకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. ఎగువ జలాశయాలలో నీటిని నిల్వ చేసుకున్న సామర్థ్యం ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం, తెలుగుగం లైనింగ్ పనుల పేరుతో ఆలస్యం చేసి రైతులను నష్టాలలో ముంచారనే అపవాదు కూడా ఏర్పడింది. మండలంలోని రైతులు రెండో కారు పంటపై హామీ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే మండలంలో ఏ.కోడూరు నుండి భీమవరం వెళ్ళే బ్రిడ్జి సమస్య రైతులకు ఇచ్చే సబ్సిడీలు, రెవెన్యూ సమస్యలు కూడా వినపడుతున్నాయి. వర్షాకాలం వస్తే గ్రామాలలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అలాగే త్రాగునీటి సమస్యలపై కూడా పరిష్కారం లభించాలని ప్రజలు కోరుతున్నారు. నేటి నుండి మండలంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి రాజకీయ ప్రచార భాగంలో పాల్గొంటారని, రేపటి నుండి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శ్రీశైలం నుండి తన ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తుండడంతో బండి ఆత్మకూరు మండల సమస్యల పరిష్కారంపై హామీ దొరుకుతుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు.



జీసీపాలెం దగ్గర ఉన్న వాగు పాత చిత్రం



వెలవెలబోతున్న తెలుగుగంగ ప్రధాన కాలువ

# సూపర్‌సిక్స్ పథకాలతోనే ప్రజల భవిష్యత్తు గ్యారెంటీ

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః**

బాబు సూపర్ సిక్స్ పథకాలతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని ఆళ్లగడ్డ టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చాకరాజువేముల గ్రామంలో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని సూపర్ సిక్స్ పథకాలతోపాటు బీసీ డిక్లరేషన్ 100శాతం అమలు చేస్తామని ఆయన అన్నారు. బిసి అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని బీసీలకు 50సంవత్సరాలకే 4వేలు ఫించన్ అందిస్తామని బీసీలకు రక్షణ చట్టంలాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రతి వార్డు, గ్రామము అభివృద్ధి చెందుతాయని మహిళలకు మహాశక్తి పథకం ద్వారా పలు సంక్షేమ పథకాలు అమలు చేసేలా చంద్రబాబు మేనిఫెస్టో రూపొందించారని మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణంతోపాటు మూడు గ్యాస్ సిలిండర్లు కూడా అందిస్తారని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఉద్యోగ అవకాశాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఆయన అన్నారు. కావున రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గ్రామ నాయకులు వడ్డమూడి మల్లేశ్వర చౌదరి, లింగుట్ల నాయుడు, సిద్ధి సత్యనారాయణ ఆధ్వర్యంలో భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అవేష జనసందోహం మధ్య భారీ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, వడ్డమూడి మల్లేశ్వర చౌదరి, లింగుట్ల నాయుడు, సిద్ధి సత్యనారాయణ, చెలుంగారి అంకన్న యాదవ్, సురేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

# కూటమి పార్టీలకు ఓటుతో బుద్ధిచెప్పండి

**– మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. 7వ వార్డు ఫరూక్‌నగర్ టిడిపి నుంచి దాదాపు 150 కుటుంబాలు మాజీ ఏపిపిఎస్సీ మెంబర్ డా. నౌమాన్, కౌన్సిలర్ కలాం బాష, మన్నాన్ బాబా, వైసీపీ నాయకులు మహబూబ్ బాష, సోహెల్‌రానా ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. నంద్యాలలో ఎప్పుడు జరగనంత అభివృద్ధి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత అభివృద్ధి పనులను చేశార న్నారు. అందు వల్లే నేడు వైసీపీలో చేరడం జరిగిందన్నారు. అదే విధంగా వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి గెలుపుకు మా వంతు కృషి చేసి నంద్యాలలో వైసీపీ జెండా ఎగురవేస్తామన్నారు. మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ అభివృద్ధికి యువకులు ఆకర్షితులై టీడీపీ, జనసేన నుంచి పెద్ద సంఖ్యలో వైసీపీలో చేరుతున్నారన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి మరోసారి రావాలన్నారు. అదే విధంగా నంద్యాలలో యువకుడు



ఏడవ వార్డులో చేరిన యువత



పదమూడవ వార్డులో చేరిన యువత

ఉత్సాహవంతుడు వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి గడచిన ఐదు సంవత్సరాలలోనే ఎన్నడు జరుగనంత అభివృద్ధిని ప్రజలకు అందించారన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తారని తెలియజేశారు.

**సచివాలయ వ్యవస్థతో నిరుద్యోగులకు ఉద్యోగాలు – మాజీ మంత్రి**

వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. 13వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి టైలర్ శివ, కాల్వ నాగరాజు ఆధ్వర్యంలో టీడీపీ యువకులు వైసీపీలో చేరారు. యువకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పని చేశామని గుర్తింపు లేకపోవడంతో వైసీపీలోకి వచ్చామన్నారు. నంద్యాలలో సంక్షేమం, అభివృద్ధిని కళ్ళారా చూసిన తర్వాత పార్టీలోకి వచ్చామన్నారు. శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ యువత జగన్మోహన్‌రెడ్డి వెంట నడుస్తుందన్నారు. చిన్న వయసులో ఎమ్మెల్యే రవి నంద్యాలలో అభివృద్ధి చేసి చూపించారన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే నంద్యాలను రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతారన్నారు. ఈ కార్యక్రమంలో శివకాంత్, బాలకృష్ణ, అంజి, మహేష్, శివ, హరి, ప్రవీణ్‌కుమార్, శంకర్, హుసేన్, కాశీ, గణేశ్, సురేష్, షరీఫ్, గోవిందు, శివరామిరెడ్డి, బాచం నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని నియోజకవర్గం శాసనసభ్యుడిగా ఆశీర్వాదించి ఓటరు మహాశేయోలు తనను గెలిపించాలని ఇండియా కూటమి అభ్యర్థి రమేష్ యాదవ్ ప్రచారాన్ని చేపట్టారు. గురువారం పట్టణంలోని ఖాజీపూర, మరాఠిగేరి, పి.ఎన్ రోడ్డు, ఎం.ఎం రోడ్డు, తదితర కాలనీలలో ఇండియా కూటమి అభ్యర్థులైన సీపీఐ అజయ్ బాబు, సీపీఎం తిప్పన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్‌లతో కలిసి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

అంతకుముందు ఇండియా కూటమి అభ్యర్థులు ఇంటింటికెళ్ళి ఓటర్లను తమ ఓటును కాంగ్రెస్ అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీస్సులతో తనను గెలిపిస్తే తమ సేవకుడిగా ప్రజలకు సమస్యలను తీర్చి పట్టణంలో ఉన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఓటర్లకు అభివాదాలు చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్ల పట్టణ ప్రజలు మొగ్గు చూపారు. ఈ



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్

కార్యక్రమంలో ఇండియా కూటమి నాయకులతోపాటు కాంగ్రెస్ నేతలు దీలిప్ దోకా, మారుతిరావు, తాయన్న, తదితరులు పాల్గొన్నారు.

# 27 పాలిసెట్‌కు శిక్షణ పొందుతున్న విద్యార్థులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 27వ తేదీన నిర్వహించే పాలిసెట్ పరీక్షకు 5,460మంది విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని 18 పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాలిసెట్ కో ఆర్డినేటర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాలలో మీడియా సమావేశం ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, ప్రభుత్వ పాలిటెక్నిక్



పాలిసెట్‌కు శిక్షణ పొందుతున్న విద్యార్థులు

**27న పాలిసెట్‌కు 5460 మంది విద్యార్థుల దరఖాస్తులు**
**– 18 పరీక్షా కేంద్రాలలో పాలిసెట్**
**– పాలిసెట్ కో ఆర్డినేటర్ శ్రీనివాస ప్రసాద్**

కళాశాలల్లో ప్రవేశం కొరకు నిర్వహించే పాలిసెట్ పరీక్షను సాంకేతిక విద్యాశాఖ నిర్వహిస్తున్నదని పాలిసెట్ శిక్షణను నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని నంద్యాల, బేతంచెర్ల, శ్రీశైలం పాలిటెక్నిక్‌ల ఆధ్వర్యంలో 18 పరీక్షా కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఒక గంట ముందుగా ఆయా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవడంలో ఇతర సందేహాలకై హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదించాలని తెలిపారు. నంద్యాలలో 12 పరీక్షా కేంద్రాలలో 4173మంది హాజరవుతున్నారని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన శిక్షణకు 391మంది హాజరయ్యారని తెలిపారు.

# వెలుగోడులో వైసీపీకి ఝలక్...

**టీడీపీలో 15 కుటుంబాలు**



టీడీపీ పార్టీలో చేరిన వైసీపీ వర్గీయులు



సమావేశంలో మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడులో అధికార వైఎస్సార్‌సీపీ పార్టికి మరో ఝలక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పాలడైరీ ఆబిద్, మద్దిలేటి, నాగేళ్ళ సుధీర్‌బాబు, గౌండ ఇబ్రహీం, సాజిద్ అలీ, సెంట్రింగ్ మాబాషా తదితరులతో పాటు 15 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి శ్రీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టిలో చేరారు. వీరికి బుడ్డా రాజన్న కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. తదనంతరం మిత్రపక్షం జనసేన నాయకుడు దూపం అభిమన్యుడు నివాసం నందు జనసేన శ్రేణులతో సమావేశమై పలు అంశాలపై చర్చించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం అసెంబ్లీ టిడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

## బుడ్డా సతీమణి ఇంటింటి ప్రచారం



ఎన్నికల ప్రచారంలో భాగంగా బుడ్డా సతీమణి బుడ్డా శైలజ

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు పట్టణలో టీడీపీ కార్యకర్తలు, జనసైనికులతో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సతీమణి బుడ్డా శైలజ గురువారం గుర్రంపేటలో బాబు సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ శ్రీశైలం నియోజకవర్గ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించమని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ అన్నారపు సీతమ్మ, మాజీ ఎంపీపీ సీతా లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ కలాం, టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్‌ఖాన్, మండ్ల శంకర్‌రెడ్డి, ఎల్లాల కృష్ణుడు, రాఘవరెడ్డి, ఆంజనేయులు, జనసేన షాలు, శ్రీను, టి.నాగరాజు నాయక్, బి.రాము, ఎల్.జనార్ధన్, శ్రీనివాసరెడ్డి, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను కమీషనర్ తనిఖీ

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సిబ్బందితో కలిసి మున్సిపల్ కమీషనర్ రామచంద్ర రెడ్డి తనిఖీలు నిర్వహించారు. గురువారం మున్సిపల్ ఎంఈ., ఎఈలతో కలిసి వార్డులలో పోలింగ్ కేంద్రాలను కమీషనర్ తనిఖీ చేసి ఏర్పాట్లు, వసతులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏలాంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల పట్ల ఫిర్యాదులొస్తే సహించేది లేదని హెచ్చరించారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమీషనర్

## ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఇండియా కూటమి సభ్యులు

**కోసిగి మేజర్ న్యూస్:**
మంత్రాలయం నియోజకవర్గంలో జరుగబోయే ఎమ్మెల్యే ఎలక్షన్‌ల్లో ఇండియా కూటమి అభ్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణంరాజ్‌దొరను గెలిపించాలంటూ సిపియం నాయకులు మల్లయ్య, రాముడు కోరారు. కేంద్రంలో బిజేపి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ మతోన్మాదాన్ని ప్రేరేపిస్తుందన్నారు. దేశసంపదను కార్పోరేట్లకు కట్టబెడుతూ రాజ్యాంగ హక్కులను కులరాస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం, వైకాపా పార్టీలు బిజేపికి మద్దత్తు తెలుపుతున్నాయని అలాంటి పార్టీకి ఓటువేయకుండా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అయిన మురళీకృష్ణంరాజ్‌దొరకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పరమేష్, హనుమంతు, మహదేవ, ఈరన్న, వీరేష్‌లు పాల్గొన్నారు.

## నేడు సద్గురు సాయిబన్నదాద ఉరసు

★ హజర్ కాకున్న భక్తజనం



సాయిబన్నదాద



సాయిబన్నదాద దర్గా

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
హొళగుంద గ్రామంలో భగీరథి తీరంలో కొలవైన సద్గురు మేల్‌మరే సాయిబన్నదాద ఉరసు శుక్రవారం గ్రామంలో ఆంగరంగ వైభవంగా జరగనుంది.గురవారం ఆర్థరాత్రి నుండి శుక్రవారం తెల్లవారి జామున వరకు దాద గంధ మహోత్సవం కార్యాక్రమం జరగుంది.సాయిబన్నదాద ఆదోని మండలం సంతేకూడ్లురు గ్రామంలో కొలువైన ఆరాధ్య సిద్దలింగప్పతాత శిష్యుడు.సాయిబన్నదాద గ్రామంలో కొలువై భక్తుల పాలిట కల్పతరువుగా వర్థిలుతున్నారు.ఉరసు ఉత్సవాలకు కార్యాక్రమానికి భక్తులు మండలం నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హజరవుతారు.ఉరసు ఉత్సవాల సందర్బంగా కన్నడ నాటక ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యాక్రమాలు జరగనున్నాయి.

## టీడీపీతోనే రాష్ట అభివృద్ధి - మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధికి సాధ్యమవుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారంనాడు బనగానపల్లె పట్టణంలో ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి జగన్ అపద్ధపు హామీలతో గద్దెనెక్కారని నాడు మద్యం నిషేదం చేశాకే ఎన్నికల్లో ఓటు అడుగుతానని ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ చార్జీలతోపాటు చెత్త పన్నులు కూడా విధించారని అన్నారు. ఈ పాలనలో ఎక్కువగా నష్టపోయినది బడుగు బలహీనవర్గాలేనని వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెల్లికి న్యాయం చేయలేనివాడు ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలందరూ కలిసి చంద్రబాబును గెలిపించుకోవాలని టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమం చేకూరుతుందని తెలిపారు. ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

### మంత్రాలయం అభివృద్ధి చెందాలంటే

# టీడీపీ అధికారంలోకి రావాలి

- రాఘవేంద్రస్వామిని దర్శించిన ఎమ్మెల్యే అభ్యర్థి
- వాల్మీకులు ఓట్లు మాత్రమే అవసరమా..?
- బాలనాగిరెడ్డి నియోజకవర్గానికి చేసింది శూన్యం
- మాపై అవినీతి ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా



మాట్లాడుతున్న తిక్కారెడ్డి



మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**
మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని నాయకులు పేర్కొన్నారు. గురువారం ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి, ఎమ్మెల్సి బి.టి. నాయడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ, మూడు సార్లు బాలనాగిరెడ్డి గెలిచిన నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. సాగు-తాగునీరు సమస్య అధికంగా ఉన్నా, ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. అందువలన ఈ నియోజకవర్గం ఏడారిగా మారి అవకాశం ఉందని, రైతులంతా వలసబాటలో పడుతున్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి కూటమి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తమపై అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. తమపై అవినీతి చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలకు దూరంగా ఉంటామని సవాల్ విసిరారు. తాము సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని, నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉన్నారని, వారికి సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. బాలనాగిరెడ్డి మండలానికి ఒకరిని పెట్టి దోచుకుంటున్నారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల ప్రజలకు తాగు-సాగునీరు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. నియోజకవర్గంలో వాల్మీకులు అధికంగా ఉన్నారని, వారి ఓట్లతో గెలిచిన బాలనాగిరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినందుకు రౌడీలని అనడం సరైంది కాదని మాట్లాడే ముందు ఆలోచించాలన్నారు. ఆయన ముందుగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకొని నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయనకు నాయకులు, అభిమానులు క్రెయిన్ సహాయంతో పూలమాలతో సన్మానించారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, టీడీపీ నాయకులు రామాకృష్ణారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, ఉలిగయ్య, రామిరెడ్డి, ముత్తురెడ్డి, నర్సిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, యువనేత రాకేష్‌రెడ్డి, దీపక్ తేజ, రఘునాథ్‌రెడ్డి, సురేష్ నాయుడు, తోవి రామకృష్ణ, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, జనసేన ఇంచార్జీ లక్ష్మన్న, ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ వేస్తున్న టీడీపీ అభ్యర్థి



నామినేషన్ వేస్తున్న టీడీపీ అభ్యర్థి

# ఆదరించండి.. అండగా ఉంటాం

గంగుల అవంతికా రెడ్డి

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః -**
మరోమారు ఆదరించండి ప్రజలందరికీ అండగా ఉంటామని వైకాపా ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి సోదరి గంగుల అవంతికా రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని డబ్ల్యు గోవిందిన్నె గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు ఆళ్ళగడ్డ ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రా రెడ్డిని గెలిపించాలని కోరారు. తద్వార నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాలు మరింత అభివృద్ధి చేసుకుందామని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ బిజేంద్రా రెడ్డి గెలుపు కోసం భేధాభిప్రాయాలు లేకుండా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. గంగుల కుటుంబం ఎప్పుడూ పేదల పక్షాన నిలబడే కుటుంబమని ఎవరికి ఏ కష్టం వచ్చిన ముందుండి సాయం చేసే కుటుంబమని పేర్కొన్నారు. పేదవాళ్ల అభివృద్ధితోపాటు అన్ని వర్గాల ప్రజలు సతోషంగా ఉండాలంటే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఎమ్మెల్యే బిజేంద్రా రెడ్డికి , మరోక ఓటు ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డికి వేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అక్కా చెల్లెమ్మలను , వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారితో మమేకమై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వాలంటీర్లు ఫించన్‌లు ఇతర సంక్షేమ పథకాలను లబ్దిదారుల ఇళ్ల వద్దకే వచ్చి ఇస్తుంటే ఓర్వలేక కుట్రలు పన్ని అడ్డుకుంటున్న చంద్రబాబును టీడీపీ కూటమి నాయకులను చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకోవాలంటే కచ్చితంగా గంగుల బిజేంద్రా రెడ్డికి ఓటు వేసి ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగుల అవంతికా రెడ్డి, ఎంపిపి అమర్నాథ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ భూమా చెంచిరెడ్డి, మోహన్ నాయుడు, కర్నాటి క్రిష్ణా రెడ్డి, భూమా శ్రీనివాస రెడ్డి, శాంతయ్య, మద్దిలేటి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గంగుల అవంతికా రెడ్డి

# జగన్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు

**ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి**



శిల్పా రవికి ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**

జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్ర భవిష్యత్తు అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. గురువారం షాదిక్‌నగర్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా, వార్డు ఇన్‌చార్జి జలీల్ బాష ఆధ్వర్యంలో ఆయనకు పూల వర్షంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల జీవితాల్లో వైసీపీతోనే వెలుగులు నిండుతాయన్నారు. జగన్ పాలనలో ఇంటింటికి మేలు జరిగిందన్నారు. ప్రజా రంజక పాలన కోసం వైసీపీని ఆదరించాలని కోరారు. జగన్‌తోనే సంక్షేమ రాజ్యం సాధ్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చామన్నారు. ధర్మయుద్ధం చేస్తున్న ముఖ్యమంత్రికి అండగా నిలవాలన్నారు. అధర్మ కూటమికి బుద్ధి చెప్పాలన్నారు. టీడీపీ, వైసీపీ పాలనలో వ్యత్యాసాన్ని గమనించాలన్నారు. నంద్యాల టీడీపీ అభ్యర్థి ఎప్పుడు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు, కష్టాలను తెలుసుకున్న పాపాన పోలేదన్నారు.



కానాలలో శిల్పారెడ్డి ఇంటింటి ప్రచారం

ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. ఏడు పదులు దాటిన విషయంలో చివరి అవకాశం అంటూ కోరుతున్నారన్నారు. ఎన్నికల్లో ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్లు శ్రీధర్, పాంషావలి, రత్నబాబు చౌదరి, సునీత, చంద్రశేఖర్, మహబూబ్ బాష, చాంద్ బాష, హుసేన్, జాకీర్, హరి, షఫి, బాదుల్లా, వలి, అల్లా బకాష్, రంగారావు, ప్రసాద్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

**జగనన్నతోనే సంక్షేమ రాజ్యం – శిల్పా నాగినిరెడ్డి**

జగనన్నతోనే సంక్షేమ రాజ్యం సాధ్యమని శిల్పా నాగినిరెడ్డి అన్నారు. 21 సంవత్సరాలు పదవులు అనుభవించిన ఫరూక్ నంద్యాలకు చేసింది శూన్యమన్నారు. పదవులను అడ్డం పెట్టుకొని ఆస్తులు సంపాదించుకున్నారన్నారు. 11వ వార్డులో కౌన్సిలర్ తమీమ్ ఆధ్వర్యంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు అడుగడుగున నీరాజనాలు పలికారు. ఆమె మాట్లాడుతూ కరోనాలో శిల్పా కుటుంబం చేసిన సేవలు మరువలేమన్నారు. వాలంటీర్లతో పథకాలను ఇళ్ళ వద్దకే అందించామన్నారు. కరోన సమయంలో నంద్యాల ప్రజలను తెలుగుదేశం నేతలు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని, ప్రజలు ఆలోచించి మంచి చేస్తున్న వారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, దామోదర్‌రెడ్డి, సుహైల్ రాణా, స్వామి, మహమ్మద్ హుసేన్, వెంకటరెడ్డి, రాహేలమ్మ, రాఘువ, తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్సార్‌సీపీతోనే పేదల జీవితాలలో వెలుగులు – శిల్పారెడ్డి**

వైసీపీతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఎమ్మెల్యే సోదరి శిల్పా రెడ్డి అన్నారు.

42 వార్డులో వార్డు కౌన్సిలర్ శిరీష , వార్డు ఇన్‌చార్జి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాలను తక్కువ సమయంలోనే రవి అన్న అభివృద్ధి చేసి చూపించారన్నారు. తెలుగుదేశం నాయకులు 21 సంవత్సరాలు అధికారం అనుభవించి నంద్యాలకు ఏమి చేయలేకపోయరన్నారు. ఇప్పుడు ఓట్ల కోసం ప్రజలను మోసం చేయడానికి మరోసారి వస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ఎంతో మంది పేదవారికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే పంపించిన గొప్ప నాయకుడన్నారు. నంద్యాలలో శిల్పా రవి అన్న సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా కష్టాల్లో ఉన్న పేదవారికి ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. నంద్యాలను అభివృద్ధి చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఎప్పుడు ప్రజల బాగోగుల గురించి ఆలోచించేవాడన్నారు. ప్రజలకు మంచి చేయాలన్నదే రవన్న ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో



వైసీపీ మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాగినిరెడ్డి

వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. సాయంత్రం ఆమె నంద్యాల మండలం కానాలలో ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నంద్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు శిల్పా రవికి అవకాశం ఇవ్వాలన్నారు. నంద్యాలకు ఏమి చేయని టీడీపీ నేతలు ఓట్లు అడగటం చూస్తుంటే నవ్వు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయశేఖర్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, అనసూయమ్మ, జమీరుద్దీన్, రంగరావు, బావ మ్మ, కాసీమ్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, హుసేన్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాగినిరెడ్డి

# ఎల్లార్తి దర్గాలో రూ.కోట్లలో ఆదాయం



వక్ఫ్‌బోర్డు అధికారుల,పోలీసుల సమీక్షంలో
వివాదానికి దిగిన ఇరువర్గాల వారు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**

హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో కొలువైన హజరత్ శేక్షావలితాత,హజరత్ షాషావలితాత దర్గాల నుండి రూ.కోట్లల్లో ఆదాయం



ఎల్లార్తి శేక్షావలితాత దర్గా



వక్ఫ్‌బోర్డు ఎగ్జికూటీవ్ అధికారి అబ్దుల్ ఖుద్దూస్‌తో మాట్లాడుతున్న దృశ్యం

చేకూరినా అభివృద్ధి ఎక్కడ జరగలేదని భక్తులు ఆరోపించారు.తాతల దర్గాలు వక్ఫ్‌బోర్డు ఆధీనం చేసినప్పటి నుండి ఇప్పటి వరకు దర్గా నిర్వహణంపై జరిగిన టెండర్ ద్వారా..హుండీ ద్వారా రూ.కోట్లలో ఆదాయం వచ్చినా ప్రసిద్ధి తాతల దర్గాలను ఎక్కడ అభివృద్ధి చేసినా దాఖాలాలు లేవని భక్తులు మండి పడుతున్నారు.గురువారం తాతల దర్గాలో హుండీ లెక్కించడానికి వచ్చిన వక్ఫ్‌బోర్డు శాఖా ఎగ్జికూటీవ్ ఆధికారి అబ్దుల్ ఖుద్దూస్,సూపర్‌డెంట్ హైదర్,ఇన్స్‌ఫెక్టర్‌లు హజరైయ్యారు.ప్రస్తుతం దర్గాను వక్ఫ్‌బోర్డు అధికారులే దర్గాలని నిర్వహిస్తున్నారు.ఇది సరే గతంలో టెండర్ ద్వారా,హుండీ ద్వారా వచ్చిన ఆదాయం ఎక్కడ ఉంది.ఇప్పుడు కూడా హుండీ ద్వారా వచ్చిన ఆదాయం ఎక్కడికి వెళ్తుంది.వచ్చిన ఆదాయంను ఏమి చేస్తున్నారు.దర్గాలో ఏ ఒక్కటైనా అభివృద్ధి పనులు చేశారా.లెక్కలు చెప్పాలని గ్రామంలో కొందరు..వక్ఫ్‌బోర్డు అధికారులను ప్రశ్నించారు.దర్గాకు వచ్చిన భక్తులకు వసతి సౌకర్యాలు లేకా ఆరుబయటనే నిద్రిస్తున్నారు.మరగుదోడ్లు లేక ఇబ్బందిపడుతున్నారు.దర్గాలో నీటి సౌకర్యాలు లేకా నాన అవస్థలు పడుతున్నారన్నారు.తాతాల దార్గలో దందా,ఆరాచకం చేశారన్నారు.దర్గాకు సంబంధించిన స్థాలాలను ఆక్రమణ,కబ్జా చేసినా చూస్తున్నారని విమర్శించారు.దార్గ ద్వారా వచ్చిన ఆదాయాన్ని దోచుకున్నారని అధికారులకు చెబుతూ ఒకరిపై మాటాలు తూటాలు లాగ పేల్చుతూ అధికారుల సమీక్షంలో

ఎల్లార్తి దర్గాలో రూ.కోట్లలో ఆదాయం
★అభివృద్ధి శూన్యం వచ్చిన ఆదాయం ఎక్కడ పెట్టారు..లెక్క చూపని అధికారులు
★ దర్గా స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి ఏమి చేస్తున్నారు
★ భక్తులకు కనీసం నీటి సదుపాయం లేదు ప్రసిద్ధి దర్గాలో ఇంతా ఆరాచకమా..
★ వక్ఫ్‌బోర్డు అధికారుల సమీక్షంలో ఇరు వర్గాల వివాదం
★ దర్గాలో హుండీని లెక్కించిన వక్ఫ్‌బోర్డు అధికారులు

వివాదానికి దిగారు.అక్కడే ఉన్నా ఎస్ఐ పెద్దయ్యానాయుడు,పోలీసులు వివాదాన్ని సద్దుమణిగించారు.ఎదైనా ఉంటే అధికారులకు రాత పూర్వకంగా ఇవ్వాలని గొడవలకు పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు శాఖా ఎగ్జికూటీవ్ ఆధికారి అబ్దుల్ ఖుద్దూస్,సూపర్‌డెంట్ హైదర్‌లు మాట్లాడుతూ దర్గా విషయంలో విచారణ చేసి వక్ఫ్‌బోర్డు సీఈఒకు నివేదికను అందించి దర్గాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.అనంతరం దర్గాలో అధికారులు హుండీని లెక్కించారు.ఈ కార్యాక్రమంలో ఈఒ అబ్దుల్ రెహమాన్,దర్గ సిబ్బంది పాల్గొన్నారు.



దర్గా ఆవరణంలో నిద్రిస్తున్న భక్తులు

సూర్య

శుక్రవారం | 26 ఏప్రిల్ 2024

# వైసీపీకి భారీ షాక్

- టీడీపీలో చేరిన వైసీపీ యూత్ జనరల్ సెక్రటరీ
- ఫరూక్, బైరెడ్డి సమక్షంలో చేరిక
- శిల్పా కుటుంబ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి - ఫరూక్, బైరెడ్డి
- నంద్యాలలో టీడీపీ జెండా ఎగురవేయడమే మా లక్ష్యం



టీడీపీలో చేరిన దండే కుటుంబం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
శిల్పా కుటుంబ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి ఫరూక్, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. శిల్పా పాలనలో నంద్యాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నంద్యాలలో టీడీపీలోకి భారీగా వలసల పరంపర కొనసాగుతోంది. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రామచంద్రరావు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మరియు రాయలసీమ రీజనల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బలిజ కాపు సేవా సమితి ప్రధాన కార్యదర్శి దండే దస్తగిరి, ఆయన కుమారుడు దండే వెంకట నరేష్ తోపాటు 200 మంది వైసీపీని వీడి నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దండే దస్తగిరి దాదాపు 20 సంవత్సరాల నుంచి శిల్పా కుటుంబానికి విధేయుడుగా ఉంటూ వారు చేసే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారన్నారు. దండే వెంకట నరేష్ కూడా వైసీపీలో యూత్ జనరల్ సెక్రటరీగా చాలా క్రియాశీలకంగా పని చేస్తున్నారన్నారు. అయినా శిల్పా కుటుంబం వారిని విస్మరించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో అసహనానికి లోనైనవారు వైసీపీని వీడి టీడీపీలో చేరారన్నారు. శిల్పా కుటుంబాన్ని నమ్ముకున్న నాయకులను, కార్యకర్తలను, ప్రజలను విస్మరించడం వారి నైజమన్నారు. శిల్పా విధి విధానాలు నచ్చక చాలామంది వైసీపీ నాయకులు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారన్నారు. జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలిసి రావాలన్నారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసివచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కొత్తగా వస్తున్న వారి సేవలను వినియోగించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, రాజారాం, ఎల్ఐసి రామయ్య, పుసులూరు పుల్లయ్య, నంద్యాల టౌన్ టీడీపీ అధ్యక్షులు మునియార్ ఖలీల్, సూలం, శ్రీనివాసులు, నూనెపల్లె విఘ్నేష్, జనసేన నాయకులు సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు ఎన్ఎండి ఫాజిల్**

పరిశ్రమల స్థాపనకు మెరుగైన పాలసీని తీసుకొని వస్తామని టీడీపీ అభ్యర్థి ఫరూక్ తనయుడు ఫాజిల్ అన్నారు. నంద్యాల యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. 38వ వార్డు నందు 3వరోజు ఎన్ఎండి ఫాజిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 38వ వార్డు టీడీపీ నాయకులు బుగ్గరాముడు, మరాఠీ సూరి, శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో ఫాజిల్ మాట్లాడుతూ ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇంకెన్నాళ్లు పక్క రాష్ట్రాలకు వెళ్లి బతుకుతామన్నారు. ఒక్క పరిశ్రమ వస్తే అనుబంధంగా అనేక పరిశ్రమలు వస్తాయన్నారు. దీంతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

అందుకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. యువత భవిష్యత్తు కోసం రాష్ట్రానికి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల రూపురేఖలు మార్చడానికే ఎన్ఎండి ఫరూక్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారన్నారు. వచ్చారన్నారు. ఆనాడు హైదరాబాద్‌లో చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ నిర్మించినపుడు కంప్యూటర్లు అన్నం పెడతాయా అని హేళన చేశారన్నారు. నేడు 15లక్షల మంది ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. అందుకే అమరావతిని అభివృదిద్ధ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా వార్డుల్లో సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఫాజిల్

మన వార్డు నందు రోడ్లు, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. పన్నుల భారంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎవరు మన రాష్ట్రాన్ని మన నియోజకవర్గాన్ని, మన పార్లమెంట్‌ను అభివృద్ధి చేస్తారో ఆలోచించి రాబోయే ఎన్నికల్లో తన తండ్రి ఎన్ఎండి ఫరూక్‌ను గెలిపించాలని కోరారు.

కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఎక్కువ ఉద్యోగాలిచ్చే సంస్థలకు ప్రోత్సాహకాలు, అవసరమైన అన్ని సహాయ, సహకారాలు రాబోయే ప్రజా ప్రభుత్వంలో తాము అందిస్తామని ఫాజిల్ తెలిపారు. అలాగే అందరూ నంద్యాల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్, నంద్యాల కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిలకు గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్‌బాబు, హిమాం హుసేన్, నందమూరి నగర్ గౌస్, వడ్డె నాగేంద్ర, దెను నాయక్, ఆంజనేయులు, గురు, రాఘవ, ఆర్టీసీ ప్రసాద్, జనసేన నాయకులు బి.శివ శంకర్, షబ్బీర్ గబ్బర్ సింగ్, పబ్బతి వెంకటేష్, మద్దిలేటి , నాగార్జున, ఓబయ్య తదితర టీడీపీ మరియు జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన టంగుటూరు వైసీపీ నాయకులు



పార్టీలో చేరిన నాయకులతో మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామానికి చెందిన వంగల మహిపాల్ రెడ్డి, వంగల హరీష్, హుసేనయ్య, కంబయ్య, చెంచప్ప, చాకలి చిన్న ఖాసీం, పెద్ద ఖాసీం, బోయ దస్తగిరి, సుబ్బన్న, హనీఫ్, మధు, చాకలి పుల్లయ్య తదితరులు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

## టీడీపీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం - కాటసాని చంద్రశేఖర్ రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
టీడీపీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతాయని బనగానపల్లె టీడీపీ నాయకులు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారంనాడు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా అవుకు మండలంలోని నిచ్చెనమెట్ల, లింగంబోడు గ్రామాల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలను గాలికొదిలేసిన అసమర్థ వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతుందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగల పరమేశ్వర రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న కాటసాని చంద్రశేఖర్ రెడ్డి

# టీడీపీలో చేరిన కోరూమాన్‌పల్లె వైసీపీ కార్యకర్తలు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**
కొలిమిగుండ్ల మండలం కోరుమాన్‌పల్లె గ్రామానికి చెందిన సుంకర సుదర్శన్ బాబు, సుంకర గోవిందు, సుంకర భజగోవిందు, గణపరెడ్డి గురుపాలు, సుంకర చిన్న రమణ, సుంకర పెద్ద గోవిందు, సుంకర చిన్న గోవిందు, సుంకర పెద్ద రమణ తదితర కుటుంబాలు బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని బనగానపల్లె శాసన సభ్యులుగా బిసీ జనార్ధన్ రెడ్డిని గెలిపించుకోవడమే తమ ధ్యేయమని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్6 పథకాలతోనే నిజమైన సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌కి వస్తుందని తెలిపారు. అనంతరం బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత ఇస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.



టీడీపీ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మా తమ్ముడు బాలనాగిరెడ్డిని గెలిపించండి

-టీటీడీ పాలకమండలి పాలకమండలి సభ్యులు వై.సీతారాంరెడ్డి



వై.సీతారాంరెడ్డి నేతృత్వంలో
వైసీపీలో చేరిన తుంగభద్ర నదీతీరంలోని దుకాణదారులు

**మంత్రాలయంమేజరున్యూస్ః**
మంత్రాలయం తుంగభద్రనదీ తీరంలో ఉన్న దుకాణ సముదాయం దగ్గర గురువారం పర్యటించిన వై.సీతారాంరెడ్డి దుకాణదారులతో సమావేశమై సమీప భవిష్యత్తులో రానున్న ఎన్నికల్లో తన తమ్ముడు, మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి ఆయన గెలుపుకు సహకరించాలని వివరించారు. వచ్చే నెలలో రానున్న ఎన్నికల్లో తన తమ్ముడి బాలనాగిరెడ్డితో సహా కర్నూలు ఎంపీ అభ్యర్థి బీ.వై.రామయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అంతకు ముందు ఆయన గ్రామదేవత మాంచాలమ్మకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొన్న అనంతరం శ్రీమఠంలో శ్రీరాఘవేంద్రస్వామి బృందావనానికి విశిష్ట పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకొన్నారు. కార్యక్రమంలో రిటైర్డు తహశీల్దారు వర్మ, మండల వైసీపీ అధ్యక్షులు భీంరెడ్డి, మంత్రాలయం సర్పంచు భీమయ్య, వ్యవసాయ సలహామండలి సభ్యులు కుర్వమల్లిఖార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉపసర్పంచు హోటల్ పరమేష్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### కాంగ్రెస్ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా

# నామినేషన్ వేసిన గార్లపాటి మద్దులేటి స్వామి




**కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఆర్‌డిఓకు అందిస్తున్న గార్లపాటి మద్దులేటిస్వామి**

**డోన్, మేజర్‌న్యూస్ః**
డోన్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గార్లపాటి మద్దులేటిస్వామి గురువారం తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి నంద్యాల జిల్లా కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి లక్ష్మీనరసింహయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు పులిశేఖర్, నక్కిశ్రీకాంత్, కోయిలకొండ నాగరాజు, జనార్ధన్, పి.జీవన్‌బాబు, శేఖర్‌యాదవ్, వడ్డె రాజశేఖర్, గోపినాథరావు, మహేంద్ర, శివరాముడు, నాగరాజు, లోకినాథ్, దీవన్న, విజయ్‌కుమార్, అబ్బాస్, ప్రభాకర్, హనుమాన్, సురేష్‌రాజు, విష్ణు, శంకర్, దేవేంద్ర, జి.మధు, కే.మధు, శేషమని, సుంకన్న, చంద్ర శేఖర్, రాఘవేంద్ర, విజయ్, రంగస్వామి, మనోజ్, మల్లెంపల్లె రంగస్వామి, రాజు, సురేంద్ర, అబ్బాస్, అన్వర్, బాలమద్దయ్య, లక్ష్మీదేవి, రామమోహన్, అశోక్, హరి, రహిమాన్, అక్బర్, అంజి, మాబుభాషా, మనోజ్, వెంకటేష్, కృష్ణమోహన్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మను ఆశీర్వదించండి : అభివృద్ధికి అండగా నిలవండి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**
పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా తన అమ్మ కంగాటి శ్రీదేవమ్మను మరోసారి ఆశీర్వదించి, అభివృద్ధికి అండగా నిలవాలని పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మంపల్లె, శ్రీరంగాపురం గ్రామాలలో పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి స్థానిక వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వాలు గాని నియోజకవర్గ ప్రజల బాగోగులు చూడలేదని, కేవలం వారి స్వలాభం చూసుకున్నారే తప్పా ప్రజల సమస్యలను పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. అదేవిధంగా కేవలం వారి పార్టీ నాయకులు బాగుపడ్డారే తప్పా నమ్మిన ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టేసి, పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. కేవలం గడచిన ఐదేళ్ళకాలంలో మునుపెన్నడూ పత్తికొండ నియోజకవర్గ ప్రజలు చూడనటువంటి అభివృద్ధిని కేవలం ఐదేళ్ళ కాలంలో, అదికూడా కరోనా వంటి విపత్కర సమయంలో రెండేళ్ళు కాలయం గడిచి, కేవలం మూడేళ్ళ కాలంలోనే పత్తికొండ ఇంతటి అభివృద్ధి చెందిందంటే అది ఒక్క కంగాటి శ్రీదేవమ్మకు, ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కావున రాబోయే రోజులలో ప్రజలకు సేవలు చేసే నాయకురాలిని మరోసారి

పత్తికొండ నియోజకవర్గ
వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి



**అమ్మను ఆశీర్వదించాలని మహిళను కోరుతున్న యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి**

ఎన్నుకొని అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, సచివాలయాలు, గృహసారధుల కన్వీనర్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, ఆయా గ్రామాల వైకాపా నాయకులు, మాజీ ఎంపిటిసి సుంకిరెడ్డి, సర్పంచ్ లావణ్య, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, కృష్ణ, కమలాకర్, మండల వైకాపా నాయకులు శ్రీరామ్‌రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వర్‌రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ తీర్థం పుచ్చుకున్న టీడీపీ నాయకులు



**యువనేత సమక్షంలో వైకాపాలో చేరిన గ్రామ టిడిపి నాయకులు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**
మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మండల పరిధిలోని లక్ష్మంపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో గురువారం స్థానిక గ్రామ నాయకుల ఆధ్వర్యంలో 15 మంది వైయస్ఆర్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కంగాటి రామ్మోహన్‌రెడ్డి వైకాపా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎరుకలి రమణయ్య, ఎరుకల గోవిందు, మమేష్, అశోక్, హరి, మధు, కె.నాగరాజు, ఎం.నాగేష్. గూడురు మద్దిలేటి, వై.రాజు, అల్లుగుండు చంద్ర, ఉల్చాల చంద్ర, యంగన్నగారి లక్ష్మయ్య, పైఇంటి రాజులు ఉన్నారు. అనంతరం కంగాటి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కంగాటి శ్రీదేవమ్మకు లక్ష్మంపల్లె గ్రామం నుండి అధిక మెజార్టీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, సచివాలయాలు, గృహసారధుల కన్వీనర్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీదేవి హుండీ ఆదాయం రూ. 17,73000



**అమ్మవారి హుండీ లెక్కిస్తున్న దృశ్యం**

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**
నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయం నందు గురువారంనాడు ఆలయ పర్యవేక్షణ అధికారి హరిచంద్రా రెడ్డి మరియు అసిస్టెంట్ కమీషనర్ కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ లెక్కింపును చేపట్టారు. ఈ హుండీ లెక్కింపు నందు అమ్మవారికి 17,73,769నగదు మరియు 14.400గ్రాముల బంగారం, 300గ్రాముల వెండి భక్తులు సమర్పించడం జరిగింది అలాగే అన్నదానం హుండీ ద్వార 60,937 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కామేశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజిపి బ్యాంకు క్యాషియర్ మరియు సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బనగానపల్లె శాసన సభకు 42నామినేషన్లు

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**
మే 13వ తేదీన జరగబోయే సాధరణ ఎన్నికలకు సంబంధించి బనగానపల్లె రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు గురువారంనాడు 20మంది నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 45మంది అభ్యర్థులు శాసన సభ బరిలో నిలవడానికి నామినేషన్లు వేయడం జరిగింది. అయితే నేటి నుంచి నామినేషన్ ఉపసంహరణకు గడువు ఇవ్వడంతో చివరికి ఎంత మంది అభ్యర్థులు బరిలో నిలుస్తారో ఎంత మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## నిబంధనల ఉల్లంఘనపై సమాచారం ఇవ్వండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల సాధారణ పరిశీలకులకు ఫిర్యాదులు లేదా సమాచారం ఇవ్వవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులుగా పంకజ్ కుమార్ ల్యాండ్ ఫోన్ నెం 08514-293917కు ఫోన్ చేయాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే చర్యలపై సమాచారం అందినా, నగదు, బంగారం, మద్యం తదితర ఓటర్లను మభ్యపెట్టే వస్తువుల పంపిణీ జరిగినా అక్రమంగా రవాణా జరిగినా మరే ఇతర ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన జరిగినా వెంటనే ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆంజనేయులు సాధారణ పరిశీలకులకు లైజన్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారన్నారు. ఆళ్ళగడ్డ, నంద్యాల, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులుగా దినేష్ కుమార్ 08514-293910, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు సాధారణ పరిశీలకుల లైజన్ అధికారిగా ఉంటారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం పోలీస్ అబర్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేది 08514-293913కు ఫోన్ చేయాలని, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ హరినాథరెడ్డి లైజన్ అధికారి వ్యవహరిస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## టిడిపిలో చేరిన 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**
వైసిపి సీనియర్ నాయకలు 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పెట్రోల్ బంక్ బాష బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరగా బుడ్డా పార్టీ కండువాతో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ చేరికల పరంపర ముమ్మరంగా సాగుతుందని, ఈ చేరికలతో టిడిపి గెలుపు ఖాయమైందని అన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు సైకో పాలనతో విసుగు చెంది స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నాని అన్నారు. ప్రజలు చైతన్యవంతులయ్యారని, వైసిపి చెప్పే మాయమాటలను నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. సైకోను సాగనంపేందుకు సమయం కోసం ఎదురు చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దమయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అఖండ విజయం సాధిస్తుంని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



**బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు పెట్రోల్ బంక్ బాష**

సూర్య



# చివరిరోజు 21 నామినేషన్లు దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న టీజీ భరత్



నామినేషన్ వేస్తున్న అరుణ్‌కుమార్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 18వతేదీన విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్ మేరకు గురువారం 21మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ తెలిపారు. 25వతేదీతో నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని ఇప్పటి వరకు కర్నూలు నియోజకవర్గానికి 56నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. వీటికి సంబంధించి ఈ నెల 26వతేదీన ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3.00గంటల వరకు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగుతుందన్నారు. నామినేషన్ల స్క్రూటీ ప్రక్రియ జరిగే సమయంలో అభ్యర్థి, ఏజెంట్, ప్రపోజర్‌తోపాటు మొత్తం నలుగురు మాత్రమే హాజరుకావాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల ఉపసంహరణ 29వతేదీ ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున టీజీ భరత్ రెండు సెట్లు, కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్.జిలానీబాష నాలుగు సెట్లు, జనసేన పార్టీ తరపున ఆత్మకూరు చంద్రశేఖర్‌రెడ్డి రెండు సెట్ల దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా షెహవాజ్ బడాయి, షేక్‌మహ్మమద్ మహబాబూ, ప్రసాద్‌రావు, బండారు మురళీబాబు, ఎండి.ఇంతియాజ్ బాష, పాలవాకిటి మీనాక్షి, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున గంధం సంజీవకుమార్, సమాజ్‌పార్టీ తరపున గౌతమ్‌క్రిష్ణ, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున వకీల్‌అహమ్మద్ సమాజ్‌వాది పార్టీ తరపున గిరిపోగు అరుణ్‌కుమార్ తమ నామినేషన్ పత్రాలు అందజేశారు.

## రైతులను మోసం చేసి ఆస్తులను కూడబెట్టావ్

### – బైరెడ్డి కుటుంబాన్ని విమర్శించడం తగదు

### – ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిపై బైరెడ్డి శబరి కౌంటర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బైరెడ్డి శబరి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రైతులను మోసం చేసి ఆస్తులను కూడబెట్టుకున్న మీరు బైరెడ్డి కుటుంబాన్ని విమర్శ చేయడం తగదని దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని నిలదీశారు. గురువారం పట్టణంలోని తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ ఎంపీగా ఏమి అభివృద్ధి చేశావని, ఏనాడైనా ప్రజల వద్దకు వెళ్లావా అని ప్రశ్నించారు. నీ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకున్నావే తప్ప ఏ రోజు కూడా నంద్యాల అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నంద్యాలలో ప్రజలకు ఎంపీ పోచా అంటే ఎవరో తెలియని పరిస్థితి ఉందన్నారు. అలాంటిది బైరెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత నీకు ఉందా అన్నారు. రాయలసీమ అభ్యున్నతికి తన తండ్రి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రాజీలేని పోరాటం చేశారని, రైతులను మోసం చేసి అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకున్నావే తప్ప ఏనాడు ప్రజలకు మంచి చేసింది లేదని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రానికి రెండు కళ్లులాంటివని, వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి నవరత్నాలు పేరుతో జగన్మోహన్‌రెడ్డి నవమోసాలు చేశారని విమర్శించారు. మళ్ళీ జగన్ ప్రభుత్వం వస్తే రాష్ట్రాభివృద్ధి మరో 30 ఏళ్లు వెనక్కు వెళ్లడమేన్నారు. పాలనలో అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు సాగుతుందని బైరెడ్డి శబరి అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ పెరిగిపోతుందని, జగన్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి లేక చెడు అలవాట్లకు బానిసై కుటుంబాలకు మానసిక వేదన కలిగిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని ఈ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పబోతున్నారని ఆమె అన్నారు. నంద్యాల ఎంపీతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాలు టీడీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## ఇంటింటికి ఇంతియాజ్



ప్రజలతో మాట్లాడుతున్న ఇంతియాజ్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని 9వవార్డులో గురువారం కర్నూలు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ ఇంటింటికి ఇంతియాజ్ కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కర్నూలు న్యాయరాజధానిగా ఉండాలి అంటే ఖచ్చితంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## వైద్యం విషయంలో ఏ సమయంలోనైనా స్పందిస్తా

**కర్నూలురూరల్, మేజర్‌న్యూస్:** వైద్యం విషయంలో ఏ సమయంలోనైనా స్పందిస్తానని కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. సి.బెళగల్ మండలం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన ఎం.రాజు కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన ఆసుపత్రికి వెళ్లి రాజు పరామర్శించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడారు. రాజుకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.

## బిషప్ చర్చిలో టీజీ భరత్ ప్రార్థనలు



ఆశీర్వాదం తీసుకుంటున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టీజీ భరత్ నగరంలోని బిషప్ చర్చిలో కర్నూలు మేత్రాసనం కర్నూలు పీఠం 5వ కాపరి గోరంట్ల జ్వానేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన తన నామినేషన్ పత్రాలను కర్నూలు పీఠం కాపరి గోరంట్ల జ్వానేష్‌కు అందజేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

### ముగిసిన నామినేషన్ల పర్వం...

# 145 మంది అభ్యర్థుల నామినేషన్లు

### – నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చివరి రోజు గురువారం పార్లమెంట్ నియోజకవర్గానికి 32 మంది అభ్యర్థులు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 113మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సంబంధిత పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

**17– నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంకు 28 :**

తెలుగుదేశం పార్టీకి రెండు సెట్లు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బైరెడ్డి శబరి, వైయస్సార్ సీపీ పార్టీకి పోచా బ్రహ్మానందరెడ్డి మూడు సెట్లు, పోచా మాధవరెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా వి.చాందినిరెడ్డి, ఏ.నాగేశ్వర రావు, బి.మహేశ్వర్‌రెడ్డి, సి.సురేంద్రనాథ్‌రెడ్డి, ఈ.అనిల్ కుమార్, జి.వెంకటరమణయ్య, కె.బ్రహ్మానందరెడ్డి, కె.రాముడు, ఎం.భార్గవ రామనాయుడు, పి.గురువయ్య, కె.పెద్ద కంబగిరి స్వామి, పి.జనార్ధన్‌రెడ్డి, యు.పెద్దముని రెడ్డిలు, జై మహాభారత్ పార్టీకి గోగుల సుగుణమ్మ, నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి భూమా వీరభద్రారెడ్డి, రాష్ట్రీయ సమాజదళ్ చింతల లక్ష్మీకాంతరెడ్డి, అన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జి శాలిమియా రెండు సెట్లు, కాంగ్రెస్ పార్టీకి జే.లక్ష్మీ నరసయ్య, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియాకి మిరాజ్ అబ్దుల్లా బేగ్, మహమ్మద్ అతుల్లాఖాన్, జై భీంరావు భారత్ భారత్ పార్టీ పి.నాగ రాజు, సమాజ్‌వాది పార్టీకి ఎస్.పాండురంగయాదవ్, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీకి యు.సుబ్బ రాయుడు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి వై.గోవర్ధన్‌రెడ్డిలు దాఖలు చేశారు.



రిటర్నింగ్ అధికారికి లిబరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చాందిని నామినేషన్‌ను దాఖలు చేస్తున్న దృశ్యం

**134 – ఆళ్ళగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం 12 :**

వైయస్సార్ సీపీ పార్టీకి గంగుల బ్రిజేంద్రరెడ్డి రెండు సెట్లు, తెలుగుదేశం పార్టీకి చింతకుంట వసంత, భూమా అఖిలప్రియ రెండు సెట్లు, సమాజ్‌వాది పార్టీకి ఈ.శ్రీనివాసులు, రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీకి నేరెళ్ళ ఓబులేసు రెండు సెట్లు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ సి.రమేశ్, అన్న వైయస్సార్ కాగ్రెస్ పార్టీకి ఎం.చెన్న య్య, స్వతంత్ర అభ్యర్థులు గా ఏ.బాల పెద్దయ్య, ఆర్ల పద్మజ, కె.పెద్దిరెడ్డి, గంగుల ప్రహ్లాదరెడ్డి, కాంగ్రెస్ పార్టీకి బి.హుశేన్‌బాషాలు దాఖలు చేశారు.

**135 – శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం 15 :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శిల్పా చక్రపాణిరెడ్డి, సింగారెడ్డి కార్తీకరెడ్డి, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీకి చింతనాగేశ్వర రావు, జై భారత్ నేషనల్ పార్టీకి సయ్యద్ మహమ్మద్ సికిందర్ బాషా, బహుజన సమాజ్ పార్టీకి పల్లె చంద్రశేఖర్, జాతీయ జనసేన పార్టీకి జయనారపురెడ్డి, జైభీంరావు భారత్ పార్టీకి ఎం.సుస్మిత, జై హిందుస్థాన్ పార్టీ వై.లోకేశ్వరరెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా జె.నాగస్వామి నాయక్, వై.తిమ్మయ్య, కె.రాజమ్మలు, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా షేక్ మహబూబ్‌బాషా, తెలుగుదేశం పార్టీకి బుడ్డా శైలజ, కాంగ్రెస్ పార్టీకి అజర్ సయ్యద్ ఇస్మాయిల్, నేషనల్ మహాసభ పార్టీకి జి.మల్లికార్జునలు దాఖలు చేశారు.



నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన నామినేషన్‌ను సమర్పిస్తున్న భూమా వీరభద్రారెడ్డి

**136–నందికొట్కూరు అసెంబ్లీ నియోజక వర్గం 20 :**

స్వతంత్ర అభ్యర్థులుగా బండి జయరాజు, జి.సుధీర్, జి.సంజీవుడు, కె.జయన్న, కె.చిన్న వెంకట స్వామి, ఎం.నాగలింగం, బి.నిర్మల, పి.శ్రీరా ములు, పి.శ్రీనివాసులులు, జై భారత్ నేషనల్ పార్టీకి బోరెల్లి వెంకటరాముడు, బహుజన సమాజ్ పార్టీకి గద్దల లాజర్, సూపర్ రేంజర్స్ పార్టీకి కరుణాకర్, సమాజ్‌వాది పార్టీకి ఎన్ రాజేష్, ప్రజా ఏక్తా పార్టీకి పి.మధు, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీకి పి.హరిబాబు, అన్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎస్.వెంకటేశ్వర్లు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎస్.మునెయ్య, కాంగ్రెస్ పార్టీకి తోడూరు ఆర్థర్, తోగూరు వివేక్ జయసందీప్, భారత చైతన్య యువజన పార్టీకి సి.వెంకటరమణలు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

**139– నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం**

వైసీపీ తరుపున శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎస్ చంద్రమోహన్‌రెడ్డి, జై హిందుస్థాన్ పార్టీ తరుపున షేక్ అబ్దుల్లా షరీఫ్, జాతీయ జనసేన పార్టీ తరుపున వై సుబ్బరాయుడు, కాంగ్రెస్ పార్టీ తరుపున గోకుల్ కృష్ణారెడ్డి, జి స్వాతిరెడ్డిలు, షేక్ మహబూబ్ బాషా, స్వతంత్ర అభ్యర్థులుగా ఎల్ కేశవ, బి శ్రావణ్‌కుమార్, దాసరి చిన్న లింగమయ్య, షేక్ రియాజ్ (రెండు సెట్లు), వై. నాగశేషు, జే మాగ్రేడ్, డి.రవికుమార్, విజయకుమార్, హైగ్రీవాచారి రామాయణం, ఎం.చంద్రశేఖర్, టిడిపి తరుపున ఎన్ఎండి ఫిరోజ్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ తరుపున షేక్ అబ్బాస్, షేక్ జాఫర్‌లు, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున అల్వకొండ ప్రేమ్‌కుమార్, ఎస్‌డిపిఐ తరుపున షేక్ మహమ్మద్ ఫాజిల్ (రెండు సెట్లు), ముల్లా ఇస్మాయిల్ బాష, నీతి నిజాయితీ పార్టీ తరుపున కే రాఘవేంద్ర, జై భీమ్ రావు భారత్ పార్టీ తరుపున కె.సి.చెన్నయ్య, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున గాజులవలి బాష, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరుపున షేక్ బాబా ఫకృద్దీన్,



ఎస్‌డిపిఐ అభ్యర్థిగా అబ్దుల్ బేగ్ తన నామినేషన్‌ను సమర్పిస్తున్న దృశ్యం

**140 – బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం 17 :**

వైయస్సార్ సీపీ పార్టీకి కాటసాని రామిరెడ్డి మూడు సెట్లు, కాటసాని జయమ్మ, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీకి సిఎస్ వెంకటసుబ్బయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా ఆర్.సంజీవ్‌కుమార్, జి.మోహన్‌రెడ్డి, జి.శివప్రసాద్ ఎం.రామచంద్రనాయక్, నరహరిశెట్టి రవి, ఎం.సత్యనారాయణరెడ్డి, యు.శివనాగిరెడ్డి, జి.శేష శయనారెడ్డి, కె.రాముడు రెండు సెట్లు, జి.సుబ్బారెడ్డిలు, కాంగ్రెస్ పార్టీకి జి.ఉల్లయ్య, జి.పద్మావతిలు జాతీయ జనసేన పార్టీకి ఎస్.జనార్ధన్‌రెడ్డి, జై మహాభారత్ పార్టీకి జి.సుగుణమ్మలు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

**141 – డోన్ అసెంబ్లీ నియోజకవర్గం 12 :**

తెలుగుదేశం పార్టీకి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, వైయస్సార్ సీపీ పార్టీకి బుగ్గన రాజేంద్రనాథ్, భారత చైతన్య యువజన పార్టీకి టి.బాలసుబ్బయ్య, జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీకి బి.కుమారస్వామి, బహుజన సమాజ్ పార్టీ రెండు సెట్లు జి.రాముడు, స్వతంత్ర అభ్యర్థులుగా జి.కామేశ్వరరావు, పి.ఆనంద్, సి.అఖిల్‌కుమార్, కె.రవికుమార్, ఎం.మధుశేఖర్‌లు, కాంగ్రెస్ పార్టీకి డాక్టర్ జి.మద్దిలేటి స్వామి, జనార్ధన్‌లు తమ నామినేషన్లు దాఖలు చేశారు.